


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను


విశాఖపట్నం, బుధవారం 24-08-2022 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 289 పేజీలు : 08 వెల : 1 రూపాయి


### ప్రభుత్వ స్కూళ్లు, ఆస్పత్రుల నిర్వహణపై

# సమర్ధవంతమైన పర్యవేక్షణ


- హెల్త్ క్లినిక్స్‌ను అక్టోబరు నెలాఖరుకు పూర్తిచేయాలి
- ఉపాధిహామీ పనుల సగటు వేతనం రూ.240 ఉండేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి
- పూర్తికాని ఆర్బీకేలు, సచివాలయాలు అక్టోబరు నెలాఖరుకు పూర్తిచేయాలి
- కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం జగన్ సమీక్ష.. కీలక ఆదేశాలు



తాడేపల్లి, (విజయభాను న్యూస్) :

స్పందన కార్యక్రమంపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా.. విద్య, వైద్యంలో నాడు-నేడు పనుల ప్రగతిపై సమీక్షించారు. అదే విధంగా స్పందన కార్యక్రమంలో వస్తున్న ఫిర్యాదులు పరిష్కారం.. పురోగతి పైనా ఆయన చర్చించారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం జగన్ మాట్లాడుతూ ఉపాధిహామీ పనుల సగటు వేతనం రూ.240 ఉండేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి పూర్తికాని ఆర్బీకేలు, సచివాలయాలు, హెల్త్‌క్లినిక్స్‌ను అక్టోబరు నెలాఖరుకు పూర్తిచేయాలి. 3,966 గ్రామాల్లో డిజిటల్ లైబ్రరీలు డిసెంబరు నాటికి పూర్తిచేయాలి. ప్రభుత్వ స్కూళ్లు, ఆస్పత్రుల నిర్వహణపై సమర్ధవంతమైన పర్యవేక్షణ తరువాయి 2లో..

### తెలుగువారి కీర్తి పతాక ఆంధ్రకేసరి.. టంగుటూరి జయంతికి సీఎం జగన్ నివాళి



స్వాతంత్ర సమరయోధులు, ధీశాలి అయిన టంగుటూరి ప్రకాశం పంతులు 150వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. స్వాతంత్ర్య సంగ్రామపథంలో తెలుగువారి కీర్తి పతాక ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారు. స్వాతంత్ర్యం అనంతరం ఏర్పడ్డ ఆంధ్రరాష్ట్రానికి తొలిముఖ్యమంత్రిగా.. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి వారు వేసిన పునాదులు విశేషమైనవి. ప్రకాశం పంతులు గారి జయంతి సందర్భంగా ఘన నివాళి అంటూ ట్వీట్ చేశారు సీఎం జగన్.

### గడప గడపకు మన ప్రభుత్వము తదితర అంశాలపై ముఖ్యమంత్రి సమీక్ష



జిల్లా కలెక్టర్ల తో మంగళవారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ , గ్రామసచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, డాక్టర్ వైఎస్‌ఆర్ హెల్త్ క్లినిక్ (రూరల్), నాడు - నేడు పనులు , ఏఎంసియూ, బిఎంసియూల నిర్మాణం, వైయస్సార్ డిజిటల్ లైబ్రరీ బిల్డింగ్స్, 90 రోజుల్లో ఇంటి పట్టాల పంపిణీ, ఏపి టిడ్కో ఇళ్లు , జగనన్న భూహక్కు మరియు భూరక్ష(సర్వే), జాతీయ రహదారులు, స్పందన గ్రీవెన్స్, గడప గడపకు మన ప్రభుత్వము తదితర అంశాలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్ లో జిల్లా నుండి జివియంసి కమిషనర్ లక్ష్మీషా, డియమ్ హెచ్ఓ, డిఇఓ, పిడి హౌసింగ్, ఎడి సర్వే వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



### టీచర్ పోస్టుల భర్తీకి

# నోటిఫికేషన్



తాడేపల్లి, (విజయభాను న్యూస్) : పాఠశాల విద్యాశాఖ 502 టీచర్ పోస్టులతో డీఎస్సీ లిమిటెడ్ రిక్రూట్‌మెంట్‌కు నోటిఫికేషన్ విడుదల చేసింది. జడ్పీ, ఎంపీపీ స్కూళ్లలో 199 పోస్టులు, మోడల్ స్కూళ్లలో 207 పోస్టులు భర్తీ చేయనున్నారు. అలాగే మున్సిపల్ స్కూళ్లలో 15 పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టనున్నారు. స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ 81 పోస్టులు ఉన్నాయి. ఇదిలా ఉంటే, డీఎస్సీలో టెట్ మార్కు లకు 20% వెయిటేజీ కల్పించారు.

నేటి(ఆగస్టు 23) నుంచి సెప్టెంబర్ 17 వరకు ఫీజు చెల్లింపు గడువుగా నిర్దేశించారు. ఈనెల 25 నుంచి సెప్టెంబర్ 18 వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది. అక్టోబర్ 23న పరీక్ష, నవంబర్ 4న ఫలితాలు వెల్లడించనున్నారు.

### వరుసగా ఆరో మాసంలో రికార్డ్ స్థాయిలో

# హుండీ ఆదాయం..




**తిరుపతి :** కరోనా మహమ్మారి నుంచి ఈ ఏడాదే కాస్త విముక్తి లభించింది. అప్పటి నుంచి తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం సైతం భక్తులను పెద్ద సంఖ్యలో అనుమతిస్తోంది. దీంతో ఆరు నెలలుగా శ్రీవారి హుండీ ఆదాయం రికార్డ్ స్థాయిలో వస్తోంది. ఐదు నెలలుగా రూ.100 కోట్ల మార్కును దాటుతూ వస్తున్న స్వామివారి హుండీ ఆదాయం.. ఆరో మాసంలో ఇప్పటికే రూ.100 కోట్ల మార్క్ దాటింది. ప్రస్తుతం రద్దీ సాధారణంగానే ఉంది. అయినప్పటికీ శ్రీవారికి రికార్డు స్థాయిలో హుండీ ద్వారా భక్తులు కానుకలు సమర్పిస్తున్నారు. ఇప్పటికే ఈ మాసంలో 5, 5.15, 5.30, 5.86.. ఇలా 4 సార్లు రూ.5 కోట్లకు పైగా కానుకలను భక్తులు సమర్పించారు.

ఆగస్ట్ మాసం లో కేవలం 22 రోజులకే శ్రీవారి హుండీ ఆదాయం రూ.100 కోట్ల మార్కును దాటేసింది. 22 రోజుల్లో శ్రీవారికీ హుండీ ద్వారా 100 కోట్ల లక్ష రూపాయల ఆదాయం లభించింది. ఈ మాసంలో కూడా శ్రీవారి హుండీ ఆదాయం రూ.140 కోట్లకు చేరే అవకాశం ఉంది.

### 'విల్లు-బాణం'పై నిర్ణయం వద్దు.. ఈసీకి సుప్రీం ఆదేశం

#### శిందే, ఠాక్రే వర్గం పిటిషన్లు రాజ్యాంగ ధర్మాసనానికి బదిలీ




దిల్లీ: శివసేన పార్టీలో చీలిక నేపథ్యంలో మహారాష్ట్ర ప్రస్తుత ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే వర్గం, మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే వర్గం దాఖలు చేసిన పిటిషన్లను సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనానికి బదిలీ చేసింది. ఈ పిటిషన్లను ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం గురువారం విచారణ చేపడుతుందని చీఫ్ జస్టిస్ ఎన్.వి.రమణ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం తరువాయి 2లో..






# పారిశుధ్య పనితీరును మెరుగుపరచండి

### - నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ నగరంలో పారిశుధ్య పనితీరును మెరుగుపరచాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ తో కలసి ప్రజారోగ్యపు అధికారులతో పారిశుధ్య పనితీరుపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో పారిశుధ్య పనితీరుపై ఫిర్యాదులు అధికంగా అందుతున్నాయని, డయల్ యువర్ మేయర్, స్పందనలలో కూడా పారిశుధ్య పనులపై ప్రజల నుండి ఫిర్యాదులు విరివిగా వస్తున్నాయన్నారు. ఫిర్యాదులను నిర్ణీత కాలంలో పూర్తిచేసే పారిశుధ్యం మెరుగుపరచాలని ప్రజారోగ్యపు అధికారులను ఆదేశించారు. ప్రతి జోన్ లో జోనల్ కమిషనర్లు, ఎఎంఓహెచ్ ల పర్యవేక్షణ కొరవడిందని అన్నారు. నగరంలో క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) వాహనాలు, స్వీపింగ్ మిషన్లు ఎన్నెన్ని వున్నాయి, ఎంత మంది డ్రైవర్స్, పారిశుధ్య సిబ్బంది పనిచేస్తున్నారని ఆరా తీశారు. రోడ్డుపై కనీసం ఒక్క స్వీపింగ్ మిషన్ కనిపించడం లేదని, అవి ఎక్కడ వినియోగిస్తున్నారని అధికారులను అడిగి తరువాయి 2లో..



# రక్తదాన శిబిరం జయప్రదం చెయ్యండి

మధురవాడ (విజయభాను న్యూస్) : మదర్ థెరిస్సా జయంతి సందర్భముగా RSA యూత్ అసోసియేషన్ స్వతంత్రనగర్ మధురవాడ వారి ఆధ్వర్యంలో శుక్రవారం జరగనున్న మెగా రక్తదాన కార్యక్రమానికి దాతలు యావన్మంది పాల్గొని జయప్రదం చెయ్యాలని అధ్యక్షులు పోలిమాటి సునీల్ కుమార్ పిలుపునిచ్చారు ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసారు.

కావున రక్త దాతలు యావన్మంది ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు.

## ప్లాస్టిక్ ఫ్రీ నినాదం తో ఆగస్ట్ 28న బీచ్ రోడ్ లో వీరుమామ మెగా సింగింగ్ ఈవెంట్




విశాఖపట్నం (విజయభాను న్యూస్): మనం పర్యావరణాన్ని కాపాడుకొకపోతే బావి తరాలకు చాలా కష్టాలు ఎదురౌతాయి అని , అందుకే విశాఖ ను ప్లాస్టిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే మహాయజ్ఞం లో భాగం గా రాక్ సింగర్ మరియు కిడ్స్ రన్వే షో నిర్వహిస్తున్నామని , అంతర్జాతీయ ఈవెంట్ డైరెక్టర్ వీరుమామ అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలకు జీ వీ ఎం సీ ని కాలుపుకుని ముందుకు వెళ్లడం ఆనందం అని మేయర్ హరి వెంకట కుమారి అన్నారు. కార్యక్రమ పోస్టర్ మరియు నో ప్లాస్టిక్ బ్యాగ్స్ ను విడుదల చేసారు.

# ఉచిత కంటి వైద్య పరీక్షలు



మధురవాడ (విజయభాను న్యూస్) : సర్వేంద్రియానాం నయనం ప్రధానం ప్రతి ఒక్కరికి తమ అవయవాల్లో కళ్ళు ప్రధానమైనదని వాటిని కాపాడుకోవడం మన బాధ్యత అని వైసీపీ నేతలు అభిప్రయపడ్డారు. మహావిశాఖ 6 వార్డు పరిధి 38వ సచివాలయం వద్దగల కళ్యాణమండపంలో మంగళవారం వైసీపీ నాయకులు కనకరాజు సియ్యాద్రి, గుంటుబోయిన శ్రీనివాస్సం మరియు సంజీవ్ యాదవ్ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన కంటి వైద్య పరీక్షలకు విశేష స్పందన లభించింది, ఈ మేరకు సచివాలయ పరిధిలోగల వృద్దులకు యువతకు కంటి పరీక్షలు నిర్వహించి తగు మందులు అందజేశారు అలాగే సుమారు 32 మందికి వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా ఆపరేషన్ చేస్తామని నిర్వాహకులు చెప్పారు.అనంతరం కంటి వైద్యులు డాక్టర్ శ్రీవాణి మాట్లాడుతూ చూపు మందగించిన వాళ్లకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించడం ద్వారా కళ్ళ సమస్యలను అధిగమించవచ్చు అన్నారు. కార్యక్రమంలో మేనేజర్ చంద్రశేఖర్, సిహెచ్ శృతి, సీమ ప్రియ, సచివాలయ సిబ్బంది, యుపిహెచ్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బండి పాదయాత్రకు అనుమతించేలా చూడాలి : గవర్నర్‌కు భాజపా నేతల వినతి

హైదరాబాద్: భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పాదయాత్ర ఎట్టి పరిస్థితుల్లో కొనసాగుతుందని రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ స్పష్టం చేశారు. కొంత మంది ఎమ్మెల్యేలు అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు, సీఎం మెప్పు పొందేందుకు పాదయాత్రపై దాడులకు పాల్పడుతున్నారని లక్ష్మణ్ ఆరోపించారు. భాజపా తెలంగాణ ప్రతినిధి బృందం మంగళవారం సాయంత్రం రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ను కలిశారు. భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజాసంగ్రామయాత్రకు అనుమతిచ్చి, తగిన భద్రత కల్పించేలా రాష్ట్ర డీజీపీని ఆదేశించాలని కోరుతూ గవర్నర్‌కు వినతిపత్రం సమర్పించారు. "ప్రజా సంగ్రామ యాత్రను కొనసాగించేందుకు అనుమతించాలని, భద్రత కల్పించాలని రాష్ట్ర పోలీసులను ఆదేశించాలి. నిన్న హైదరాబాద్‌లో భాజపా కార్యకర్తలపై పోలీసులు, తెరాస కార్యకర్తలు జరిపిన దాడిపై విచారణ జరిపించాలి. జనగామలో ప్రజా సంగ్రామ యాత్రపై దాడికి కుట్ర పన్నిన తెరాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై విచారణ జరిపించాలి.

మొదటి పేజీ తరువాయి

## 'విల్లు-బాణం'పై నిర్ణయం వద్దు.. ఈసీకి సుప్రీం ఆదేశం

### శిందే, ఠాక్రే వర్గం పిటిషన్లు రాజ్యాంగ ధర్మాసనానికి బదిలీ

చేసింది. అప్పటిదాకా శివసేన పార్టీ గుర్తు 'విల్లు - బాణం'పై ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. "ఈ పిటిషన్లపై ఆగస్టు 25న రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరపనుంది. ఎన్నికల గుర్తుకు సంబంధించిన అంశాలపై ధర్మాసనం నిర్ణయం తీసుకుంటుంది" అని సీజేఐ జస్టిస్ ఎన్.వి. రమణ తెలిపారు. మహారాష్ట్రలో ఠాక్రే నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం కూలిపోవడానికి దారితీసిన రాజకీయ సంక్షోభంపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలైన విషయం తెలిసిందే. పార్టీ ఫిరాయింపులు, విలీనం, చీలిక, అనర్హతలకు సంబంధించిన అంశాలపై ఠాక్రే, శిందే వర్గాలు ఈ పిటిషన్లు దాఖలు చేశాయి. వీటిపై సర్వోన్నత న్యాయస్థానంలో విచారణ పెండింగ్‌లో ఉండగానే.. అసలైన శివసేన పార్టీ తమదేనని చెబుతూ శిందే వర్గం ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. పార్టీ నియంత్రణ, ఎన్నికల గుర్తు 'విల్లు-బాణం' తమకే కేటాయించాలని కోరింది. అయితే, దీన్ని ఠాక్రే వర్గం వ్యతిరేకించింది. సుప్రీంకోర్టులో విచారణ పూర్తికానుందన.. శిందే వినతిపై తదుపరి చర్యలు తీసుకోవద్దని విజ్ఞప్తి చేసింది.

ఈ నేపథ్యంలోనే కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల కీలక నిర్ణయం తీసుకొంది.

దీంతో విల్లంబుల గుర్తు తమదేనని రుజువు చేసే పత్రాలను సమర్పించాలని శిందే, ఉద్ధవ్ వర్గాలకు ఈసీ సూచించింది. శివసేన శాసనసభా పక్షంతో పాటు పార్టీ సంస్థాగత విభాగ సభ్యుల మద్దతు లేఖలను కూడా ఇవ్వాలని రెండు వర్గాలను కోరింది. దీంతో ఠాక్రే వర్గం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారం ఇంకా తేలలేదు గనుక.. శిందే వర్గం పెట్టుకున్న అర్జీపై ఈసీ చర్యలు తీసుకోకుండా నివారించాలని పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై గతంలో విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. ప్రస్తుతానికి శిందే వర్గం చేసిన వినతిపై ఎటువంటి నిర్ణయం తీసుకోవద్దని ఈసీకి స్పష్టం చేసింది. తాజాగా ఈ పిటిషన్లను రాజ్యాంగ ధర్మాసనానికి బదిలీ చేసిన నేపథ్యంలో మరోసారి ఈసీకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# పారిశుధ్య పనితీరును మెరుగుపరచండి

తెలుసుకున్నారు. క్లాప్ వాహనాలు ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరిస్తే, బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు ఎందుకు ఉంటాయని?... అసహనం వ్యక్తం చేశారు. ఇకపై వారంలో 3 రోజులు వార్డులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని, ఆ సమయంలో పరిశుభ్రత కొరవడినా, విధులలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన ఛర్యలు తీసుకుంటానని ఆమె తెలిపారు. నగరంలో పారిశుధ్య పనులపై ప్రత్యేకంగా ఫిర్యాద చేయదలచుకున్నవారు 24 గంటలు పనిచేయుచున్న 0891 - 2869129 గల ఫోన్ నెంబరు కు ప్రజలు ఫోన్ చేయవచ్చుని తెలిపారు. ఈ ఫోన్ నెంబర్ పూర్తిగా కాల్ సెంటర్ ఆధారితమైనందున నాకు వెంటనే సమాచారం వస్తుంది అని తెలిపారు. ఈ ఫోన్ నెంబర్ వల్ల వచ్చే ఫిర్యాదులపై ఆయా పనులను పూర్తి చేసిందీ లేనిదీ ఫిర్యాదు దారులను మేయర్ అడిగి తెలుకుంటాననీ తెలిపారు. కావున ఈ సదావకశాన్ని 24 గంటలు ప్రజలు ఉపయోగించుకోవచ్చుని తెలిపారు.

అనంతరం కమిషనర్ మాట్లాడుతూ జివిఎంసి నిర్వహించే పనులలో 90 శాతం ప్రజారోగ్య విభాగం ద్వారా ప్రజలకు సేవలు అందించగలమని తెలిపారు. పారిశుధ్య పనులు నిర్లక్ష్యం వహించకుండా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కమిషనర్ ఆదేశించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన క్లాప్ వాహనాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించ్చవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ వై. శ్రీనివాస రావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, జోనల్ కమిషనర్లు, ఎఎంఓహెచ్ లు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర కేసరి టంగుటూరి కి ఘన నివాళులర్పించిన నగర మేయర్, జివిఎంసి కమిషనర్

**విశాఖపట్నం,** : ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, స్వతంత్ర సమరయోధులు టంగుటూరి ప్రకాశం పంతులు ప్రజలలో చిరస్మరణీయంగా ఎప్పటికీ నిలిచి ఉంటారని, వారి సేవలు మరవారానివని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ పేర్కొన్నారు. మంగళవారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా వారిరువురు జివిఎంసి ప్రధాన కార్యాలయం జైల్ రోడ్డు వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగిన టంగుటూరి ప్రకాశం పంతులు ప్రజల గుండెల్లో ఎప్పుడూ చిరస్మరణీయంగా నిలిచి ఉంటారని పేర్కొన్నారు. ఆయన గొప్ప స్వాతంత్ర్య సమరయోధులు అనేక ఉద్యమాలలో పాల్గొన్నారని, ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పని చేశారని తెలిపారు. అంతేకాకుండా ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణయక పాత్ర పోషించారని తెలిపారు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకీ కెదురుగా గుండెను చూపి ఆంధ్రకేసరి అని పేరు పొందారన్నారు. అనంతరం మహోన్నతమైన వ్యక్తిని మనం ఎప్పుడు గుర్తించుకోవాలని, ఆయన పాలనా దక్షత మనకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అనంతరం నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి విశాఖ నగర పాలక సంస్థ ప్రధమ మేయర్ ఎన్ఎస్ఎన్ రెడ్డి 31వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఎ వి రమణీ, ఎస్ ఎస్ వర్మ, వై శ్రీనివాసరావు, చీఫ్ సిటీ ప్లానర్ సురేష్ , కార్యదర్శి నల్లనయ్య, జోనల్ కమిషనర్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ

### - జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నగరానికి ప్రధాన సమస్య ప్లాస్టిక్కే అని, దాని నిర్మూలనకు ప్రజల సహకారంతో కృషి చేస్తున్నట్లు జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ పేర్కొన్నారు. మగళవారం ఆయన బీచ్ రోడ్డు ప్రాంతంలోని పలు పాయింట్ లలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీన విశాఖ సాగర తీర వెంబడి ప్లాస్టిక్ ఏరివేత కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుడతారని, దాదాపు 20 వేల మంది ప్రజలు, వివిధ సంస్థల ప్రతినిధులు, స్వచ్ఛ భారత్ అంబాసిడర్లు, అధికారులు పాల్గొంటారని వారికి ఏ అసౌకర్యం కలగకుండా త్రాగు నీరు లాంటి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మొత్తం 40 పాయింట్ లను గుర్తించి ఆయా ప్రాంతాలలో బీచ్ శుభ్రత చేపట్టడం జరుగుతుందని తెలిపారు. న్యూ యార్క్ ఎన్జిఓ సంస్థ "పార్లే ఫర్ ది ఓషన్" ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి సహకారం అందిస్తారని తెలిపారు. తీరం వెంబడి ఉన్న వ్యర్థాలను వాహనం ద్వారా వెంటవెంటనే డంపింగు యార్డుకు తరలింపు చేసేందుకు ఏర్పాట్లను పరిశీలించారు. చాలా చోట్ల బహిరంగ మల మూత్ర విసర్జన జరుగుతుందని, ఆయా ప్రాంతాలలో నిఘా వుంచి బహిరంగ మల మూత్ర విసర్జన జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.




### ప్రభుత్వ స్కూళ్లు, ఆస్పత్రుల నిర్వహణపై

# సమర్ధవంతమైన పర్యవేక్షణ

ఉండాలి ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక ఫోన్ నంబర్లతో బోర్డులను ఏర్పాటు చేయాలి అక్టోబరు 2నాటికి వేల గ్రామాల్లో జగనన్న భూహక్కు మరియు భూ రక్షసర్వే పూర్తికావాలి. సంబంధిత వ్యక్తుల చేతిలో జగనన్న భూ రక్ష హక్కు పత్రాలు ఇవ్వాలి. అక్టోబరు తర్వాత ప్రతినెలలోనూ వేయి గ్రామాల్లో సర్వే పూర్తిచేసి పత్రాలు అందించేలా చర్యలు తీసుకోవాలి గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రది రోజూ మధ్యాహ్నం 3 గటలనుంచి సాయంత్రం 5 గంటలవరకూ స్పందన కార్యక్రమంగా కచ్చితంగా జరగాలి. ప్రతి సోమవారం జిల్లా, డివిజన్, సబ్ డివిజన్, మండల స్థాయిల్లో కచ్చితంగా స్పందన జరగాలి. సంబంధిత అధికారులు కచ్చితంగా స్పందనలో పాల్గొనాలి. ప్రతి బుధవారం స్పందన వినతులపై కలెక్టర్లు సమీక్ష చేయాలి ప్రతి గురువారం చీఫ్‌సెక్రటరీ జిల్లాకలెక్టర్లతో స్పందనపై సమీక్షచేయాలి. అదే సమయంలో ఎస్‌డీజీ లక్ష్యాలపైనా రివ్యూ చేయాలి. గడప గడపకూ మన ప్రభుత్వం పేరుతో నేరుగా ప్రజల వద్దకు ఎమ్మెల్యే, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు వెళ్తున్నారు. ప్రజలనుంచి వచ్చిన వినతుల ఆధారంగా అందులో ప్రాధాన్యతా పనులుగా గుర్తించి వాటిపైన ఒక విజ్ఞప్తిని సంబంధిత ఎమ్మెల్యే పంపిస్తున్నారు.

ఈ ప్రాధాన్యతా పనులను పూర్తిచేయడానికి ఒక్కో సచివాలయానికి రూ.20లక్షల రూపాయలను కేటాయించాం ఈ పనులు చేపట్టేలా, యద్ధ ప్రాతిపదికిన వాటిని పూర్తిచేసేలా తగిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉంది వేగంగా పనులు చేపట్టడమే కాదు, వాటిని అంతే వేగంతో పూర్తిచేయాలి, దాదాపు 15వేల సచివాలయాలకు ప్రాధాన్యతా పనులకోసం రూ.3వేల కోట్లు ఖర్చు చేయబోతున్నాం. వృద్ధిరేటులో ఏపీ టాప్‌గా నిలవడం సంతోషకరం 2021-22లో ఏపీ స్థూల ఉత్పత్తి వృద్ధిరేటు 11.43 శాతంగా నిలవడం సంతోషకరం దేశ వృద్ధిరేటు కంటే అధికంగా ఉంది. పారదర్శక విధానాలే ఈ వృద్ధికి మూలకారణమని భావిస్తున్నా ఆగస్టు 25న నేతన్న నేస్తం సెప్టెంబర్ 22న వైఎస్సార్ చేయూత కార్యక్రమం చేపట్టనున్నట్లు సీఎం జగన్ పేర్కొన్నారు.

## 26న సముద్ర తీర పరిశుభ్రత కార్యక్రమం విజయవంతం చేయండి

### - జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీ శ

విశాఖపట్నం : ఆగస్టు 26న చేపట్టే బృహత్తర కార్యక్రమం "విశాఖ సముద్ర తీర పరిశుభ్రత" ను విజయవంతం చేయాలని జివిఎంసి కమిషనర్ తెలిపారు. మంగళవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో జివిఎంసి ఉన్నతాధికారులు, సచివాలయం కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ మహా విశాఖ నగరంలో చేపట్టబోతున్న సముద్ర తీర పరిశుభ్రత కార్యక్రమం దేశంలోనే అతి పెద్ద కార్యక్రమమని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయవలసిన బాధ్యత జివిఎంసి పై ఆధారపడి ఉందని తెలిపారు. ఈ బృహత్తర 28 కిలోమీటర్ల సముద్రల తీరం లో 40 ప్రాంతాలలో 25 వేల మంది వాలంటీర్లతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందుకు సంబంధించిన విధి విధానాలను వాలంటీర్లకు తెలియపరిచారు. వారికి కేటాయించిన ప్రాంతాలలో సముద్రతీర శుభ్రతకు కావలసిన పనిముట్లతో ముందస్తుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం వ్యర్థాల సేకరణ కు ముందు, ఆ తరువాత బృందంతో ఫోటోలు తీసుకోవాలని, 26వ తేదీ ఉదయం 6 గంటలకు ఎవరికి కేటాయించిన ప్రాంతాలలో వారు సిద్ధంగా ఉండాలని కమిషనర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమం లో పలు విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలు, వివిధ స్వచ్ఛంద సంస్థలు, సంబంధించిన అధికారులు, న్యూయార్క్ ఎన్జిఓ సంస్థ 'పార్లే ఫర్ డి ఓషన్" ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని డ్రోన్ కెమెరాల ద్వారా చిత్రీకరించటం జరుగుతుందని, ఇది ఒక అంతర్జాతీయ కార్యక్రమంగా భావించి దేశంలోనే ప్రప్రథమంగా జరగబోతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ సూచించారు. జోనల్ కమిషనర్లు ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు చిత్తశుద్ధితో పని చేయాలని తెలిపారు.

# పథకాలతో ప్రతీ కుటుంబంలో ఆనందం

## నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మాకవరపాలెం(విజయభాను న్యూస్) : సంక్షేమ పథకాలతో ప్రతీ కుటుం బానికి లబ్ధిచేకూరుతుందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్‌గణేష్ అన్నారు. మంగళవారం మాకవరపాలెం మండలం తామరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. ఎమ్మెల్యేకు గ్రామంలో ఘన స్వాగతం లభించింది. మహిళలు ఇక్కడపడితే అక్కడ హారతలు పట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు జగన్ పాలనపై హర్షం వ్యక్తం చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల అభీష్టాన్ని నెరవేర్చే దిశగా రాష్ట్రంపై ఆర్థికభారం మోపకుండా సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డిదే నన్నారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలను అందించేందుకు పరిపాలన విభాగానికి చెందిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను భాగస్వాములను చేశ్యారన్నారు. ప్రజలకు మేలు చేస్తున్న సీఎం జగన్ మోహన్‌రెడ్డికి రాబోయే రోజుల్లో అండగా నిలవాలన్నారు. అనంతరం పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రసరణ కార్యక్రమం చేపట్టారు.

ఈ కార్యక్రమంలో ఎంపిపి రుత్తల సత్య నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు రుత్తల వాసు, తామరం సర్పంచ్ గొంతిన చల్లారత్నం, గొంతిన హరిబాబు, వైస్ ఎంపిపి రుత్తల లక్ష్మీ, వైసిపి నాయకులు, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎంపిడిఒ అరుణశ్రీ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

---

# విషయం చెప్పకుండా వేధిస్తున్నారు

## ఏఎస్డబ్ల్యువో మొల్ల భవాని పై వార్డెన్లు ఉమ్మడి ఖండన

## పద్ధతి మార్చుకోకపోతే సామూహిక సెలవుకు రంగం సిద్ధం



అరటి గెలను నేలపై వేసి... వార్డెన్ దూషిస్తున్న ఏఎస్ డబ్ల్యూ ఓ యొక్క ఫైల్ ఫోటో

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం, (విజయభాను న్యూస్) : దశాబ్ద కాలంగా నర్సీపట్నంలో వసతి గృహ సంక్షేమ శాఖ అధికారులు వీధిన పడ్డ పాపాన పోలేదు. టమోటా కేజీ ? 90 రూపాయల అమ్మినా.... ఉల్లిపాయలు కేజీ 70 రూపాయలు కే అమ్మినా... ఏదో విధంగా తమ పిల్లలే అని భావించి, హాస్టల్లో ఉన్న విద్యార్థులకు భోజనం పెడుతూనే వస్తున్నారు. ఇదిలా ఉండగా ఇప్పటికే ప్రభుత్వం వీరికి బిల్లులను చెల్లించలేదు. అయినా తమపై డేగ కళ్ళు ఉన్నాయని తెలిసి, ఉన్నదాంట్లోనే నిబంధనల ప్రకారం మెనూని అమలు చేస్తున్నారు. అందులో భాగంగానే ప్రతిరోజు నర్సీపట్నం సాంఘిక సంక్షేమ శాఖ సహాయ అధి కారిణికి వాట్సాప్ గ్రూపులో ఫోటోలు పెడుతూనే ఉన్నారు. అనేక ప్రశంసలు పొందుతూనే ఉన్నారు. ఇదిలా ఉండగా అకస్మాత్తుగా ఏఎస్డబ్ల్యువో వ్యవహార శైలిలో వచ్చిన మార్పును చూసి వారు అవక్కయ్యారు. నాతవరం మండలం కేంద్రం లోని ఒక హాస్టల్ ను ఆదివారం మధ్యాహ్నం సందర్శించారు. ఆదివారం మధ్యాహ్నం మెనూలో అరటిపండు లేనప్పటికీ......ఆ రోజు సాయంత్రం పెట్టాల్సిన ఒక అరటి గెలలో అడుగున ఉన్న చిన్న అరటిపండును చూపించి అటు మీడియా ముందు ఇటు హాస్టల్ విద్యార్థుల ముందు వసతి గృహ సంక్షేమ అధికారిని పరుష పదజాలంతో దూషించి అవమాన పరచడంపై వారందరూ అవమానానికి గురయ్యారు. అరటి గెలను పౌరుషంతో నేలకు వేసి కొట్టడంపై వారు ఆశ్చర్యానికి లోనయ్యారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు అడిదెల బాబురావు, సెక్రటరీ ఎస్ రమేష్, అసోసియేట్ అధ్యక్షులు యమ్ అప్పారావు, జాయింట్ సెక్రెటరీ గోవిందం పత్రికా ప్రకటన విడుదల చేశారు. మెనూ...పాఠించినప్పటికీ ఏఎస్డబ్ల్యువో మొల్ల భవాని టార్చర్ భరించలేకపోతు న్నామన్నారు.

ఆమె పద్ధతి మార్చుకోకపోతే సామూహిక సెలవులకు సిద్ధపడతామని హెచ్చరించారు. విషయం ఏదైనా ఉంటే చెప్పాలి.... కానీ ఇలా అధికారులను వేధించడం, హీనపరచడం తగదని వారు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

---

## భీమిలి ఆర్డీవో కార్యాలయంలో

# టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి




భీమునిపట్నం (విజయభాను న్యూస్) : టంగుటూరి ప్రకా శం పంతులు జయంతి కార్యక్రమం భీమునిపట్నం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టిన కూడా టంగుటూరి ప్రకాశం పంతులు ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగారనీ చెప్పారు. సైమన్ కమీషన్ మద్రాస్ లో పర్యటించినప్పుడు దానికి వ్యతిరేకంగా బ్రిటిష్ తూటాకు తన గుండె చూపిన ధైర్యశాలి టంగుటూరనీ,ఆయన ప్రజల గుండెల్లో ఎప్పుడూ చిరస్మ రణీయంగా నిలిచి ఉంటారని చెప్పారు. ఆంధ్ర రాష్ట్రంనకు ఆయన మొదట ముఖ్యమంత్రి అనీ అన్నారు.

అంతే కాకుండా...గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని అనేక ఉద్యమాలలోఆయన పాల్గొన్నారని చెప్పారు. ఈ కార్య క్రమంలో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# ఆకట్టుకున్న సినీ సంగీత విభావరి




విశాఖపట్నం : ద్వారకా నగర్ పబ్లిక్ లైబ్రరీలో స్వర రాగ సుధా సాంస్కృతిక సినీ సంగీత సంస్థ నిర్వహించిన సినీ సంగీతవిభావరి ఆద్యంతం అందరినీ ఆకట్టుకుంది ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారం భించారు అనంతరం ఆయన ప్రసంగిస్తూ కళలకు రాజ ధానిగా విశాఖ విరాజిల్లుతుందని తెలిపారు కార్య క్రమాన్ని నిర్వ హిస్తున్న నిర్వాహకులను ప్రశంసించారు సంస్థ అధ్య క్షులు నేరెళ్ల రమేష్ కార్యదర్శి నేరెళ్ల నాగేశ్వరరావుల సారధ్యంలో సినీ సంగీత విభావరి నిర్వహించారు.

---

## కేంద్రం ప్రభుత్వ పరిశ్రమలను

# అమ్మకాలకు పెట్టడం దారుణం



గాజువాక (విజయభాను న్యూస్): విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఆర్చి వద్ద 558 వ రోజు జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరంలో విశాఖ ఉక్కు కర్మాగారం నుంచి ఎస్ఎం ఎస్-1 ప్రతినిధులు మరియు కార్మికులు పాల్గొన్నారు.

మంగళవారం జరిగిన ఈ దీక్షను ఉద్దేశించి విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు బి అప్పారావు, ఎం వి రమణమూర్తి, నాగబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మరింత వేగంగా ప్రభుత్వ రంగ పరిశ్రమలను అమ్మకాలకు పెడుతుందని వారు తీవ్రంగా విమర్శించారు.

అందులో భాగంగానే విశాఖ ఉక్కు కర్మాగారం ఉత్పత్తులను నిలుపుదల చేసి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని వారు అన్నారు. ఇప్పటికే అనేక పర్యాయాలు ఈ చర్యను వ్యతిరేకిస్తూ అనేక ఉద్యమాలతో ప్రతిఘటించామని వారు గుర్తు చేశారు. ఈ పరిస్థితులను ఎదుర్కోవడానికి పోరాటాన్ని మరింత ఉధృతం చేయడమే ప్రధాన కర్తవ్యం గా కార్మికులు భావించాలని వారు పిలుపునిచ్చారు.దీక్షా శిబిరంలో ఎస్ఎంఎస్-1 ప్రతినిధులు విడివి పూర్ణ చంద్రరావు, ఎంవి రమణ, ముత్యాల నాయుడు, చంద్రశేఖర్, కోటేశ్వరరావు, ఎమ్ యస్ రావు తదితరులతో పాటు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

---

# ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యత

## - ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కె.వి.రమణ



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యత అని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కె. వి రమణ అన్నారు. దేవరాపల్లిలో మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఐక్యవేదిక ప్రధాన లక్ష్యం ప్రజా స్వామ్యాన్ని పరిరక్షిస్తూ, భారత రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు చేసుకునే విధంగా ప్రజలను చైతన్యవంతులను చేయడమే నన్నారు. సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తూ సమాజంలో పౌరుల బాధ్యత గురించి తెలుపుతూ అనేక అవగాహన కార్యక్రమాలు చేస్తూ వస్తున్నామని అన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా మండల, గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో కొన్ని మండలాలలో కమిటీలు ఏర్పాటు చేశామని ఇంకా కొన్ని మండలాలలో కమిటీలు ఏర్పాటు చేయవలసి ఉందని ,రాబోయే డిసెంబర్ నెల ఆఖరు నాటికి అన్ని మండలాలలో పూర్తిస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసే దిశగా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని, మండల కమిటీలు, గ్రామ కమిటీలు ఏర్పాటుకు పౌరులు, యువకులు, మేధావుల,ఉద్యోగుల సల హాలు, సూచనలు, తీసుకుంటున్నామని, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు కె.వి రమణ అన్నారు.

---

## అనిట్స్ కాలేజీ బస్ స్టాప్ లో

# ఆర్టీసీ సిటీ బస్సులు ఆగక ప్రయాణికులు అవస్థలు




భీమునిపట్నం (విజయభాను న్యూస్) ఎ.పి. ఎస్. ఆర్. టి. సి. సిటీ బస్సులు నంబర్స్, 111వి, 411, 211 బస్సు లు విజయనగరం నుండి విశాఖపట్నం వెళ్లే బస్సులు తగరపువలస ఊర్లో నుంచి రాకుండా బై పాస్ పై నుంచి వెళ్ళిపోతున్నాయి. ఆర్టీసీ డిపో డిఎం ఆదేశాలు తగరపువలస సర్వీస్ రోడ్లో వెళ్ళమని ఉన్నప్పటికీ, బస్సులు బై పాస్ పై నుండి వెళ్లిపోతున్నాయి. ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అనిట్స్ కాలేజీ వద్ద ఆపటం లేదు. విశాఖ పట్నం నుండి విజయనగరం వెళ్లేటప్పుడు మాత్రం పెద్దిపాలెం నుండి మూడు గుళ్ళు, తగరపువలస మీదుగా వెళు తున్నాయి. విజయనగరం నుండి విశాఖపట్నం వెళ్లేటప్పుడు మాత్రం అనిట్స్ కాలేజ్ వద్ద తాళ్ళ వలస వరకు టికెట్ తీసు కొన్నా బస్సు ఆపడం లేదు. రోజు ప్రయాణించే ఉద్యో గస్తులు, ప్రయాణికులు మరియు ఎ. ఎన్. హెచ్. ఆసుపత్రి రోగులు చాలా అవస్థలు పడుతున్నారు. ఆర్టీసీ అధికారులు వీరుపై చర్యలు తీసుకోవాలని ప్రయాణకులు కోరుతున్నారు. చెయ్యి ఎత్తితే ఆపమని నిధానాన్ని ఆర్టీసీ వారు మరిచారా? ప్రయాణికులే మా దేవుళ్ళు అనే సూక్తులు మరిచారా! అని ప్రయాణికులు అనుకుంటున్నారు.

---

## తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ విభాగం ఆధ్వర్యంలో

# పార్టీ నాయకులు ఆందోళన కార్యక్రమం



తాళ్లరేవు (విజయభాను న్యూస్) :తాళ్లరేవు మండలం తాసిల్దార్ కార్యాలయం వద్ద తెలుగు దేశం పార్టీ ఎస్సీ సెల్ విభాగం ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మంగళవారం ఆందోళన నిర్వహిం చారు.ఎస్సీల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలకు నిరసనగా రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో టిడిపి ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ దాట్ల సుబ్బరాజు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఎస్సీల పట్ల నిర్లక్ష ధోరణి తో వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. వారికి సంబంధించిన 27 పథకాలను నిలిపివేసి ఎస్సీలకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తాసిల్దార్ పోతురాజు కి అందజేశారు. అనంతరం స్థానిక అంబేద్కర్ భవన్లో తాళ్లరేవు మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మొర్త భైరవమూర్తి అధ్యక్షతన సమావేశం నిర్వహించి బుచ్చిబాబుకి సంపూర్ణ మద్దతును తెలియజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీనాయకులు చెల్లి అశోక్, టేకుముడీ లక్ష్మణరావు, ధూళిపూడి వెంకటరమణ, మందాల గంగ సూర్యనారాయణ, జక్కల ప్రసాద్ బాబు, మోపురి వెంకటేశ్వరరావు, ఉంగరాల వెంకటేశ్వరరావు, కట్ట త్రిమూర్తులు, వాడ్రేవు వీర బాబు, వేణుగోపాల్, పొన్నమండ రామలక్ష్మి. వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

---

## వింత వ్యాధితో ఆరు మేకలు మృతి



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : మండలంలోని వాలాబు పంచాయితీ శివారు ఇప్ప గరువు గిరిజన గ్రామంలో వింత వ్యాధితో ఆరు మేకలు మృతి చెందాయి. గ్రామంలోని బలిజి దేముడు,బలిజి అంజేనేయులకు చెందిన మేకలు వింతవ్యాదులతో సోమవారం అర్ధరాత్రి సమయంలో ఆరు మేకలు చనిపోగా మరికొన్ని మేకలు చనిపోవాడానికి సిద్ధంగా ఉన్నాయని బాధితులు లబోదిబోమంటున్నారు.ఈవిషయాన్ని 1962 కి దేవరాపల్లి పశువైద్య అదికారివారికి పోన్ చేసిన ఎవరు స్పందించడం లేదని గిరిజనులు అందోళన చేందుతున్నారు. వెంటనే స్పందించి గిరిజనులను ఆదుకోవాలని వెంటనే మెడికల్ క్యాంపు నిర్వహించాలని చనిపోయిన మేకలకు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి బి,టి దోర అదికారులను డిమాండ్ చేశారు.

# విజయభాను సంపాదకీయం


## సుస్థిరమైన వ్యవసాయానికి ప్రాధాన్యత

వ్యవసాయం-పర్యావరణ యూనిట్‌గా స్థానిక సాంకేతిక పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఆహార, పోషక వ్యవస్థల్లో నష్టాలను నివారించాలి. పంటల మార్పిడి, జీవ సేంద్రియ ఎరువులు, జీవ నియంత్రణ పద్ధతులు, పర్యావరణ వ్యవస్థతో ఇమిడ్చి, ఆధునికతను జోడించడం ద్వారా వ్యవసాయాన్ని సుస్థిరపరుచాలి. భూమి ఆరోగ్య పరిరక్షణ, నీటి సంరక్షణ, భూసారం పెంపొందింపు, నేల కోతను నివారించటం ద్వారా ఉత్పాదకతను పెంచడం దీర్ఘకాలిక లక్ష్యంగా ఎంచుకోవాలి. పర్యావరణ మార్పులను ఎదుర్కొనేందుకు కేవలం భారత్ అనుకుంటేనే కాదు, స్థానిక, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమగ్ర కార్యాచరణ అవసరం. కోపెన్ హాగెన్ సదస్సులో నిర్ణయించినట్లుగా ఉద్గారాలను తగ్గించటం ద్వారా ఉష్ణోగ్రత పెరుగకుండా భారత్ కృషిచేయాలి. పర్యావరణ మార్పులకు అనుకూల విధానాలను రూపొందించుకుంటూనే, అభివృద్ధి చెందిన దేశాలు కార్బన్ ఉద్గారాల విడుదలకు మూల్యం చెల్లించేవిధంగా ఒత్తిడి తెస్తేనే పర్యావరణం పరిరక్షించబడుతుంది. పర్యావరణ మార్పులు వ్యవసాయంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఫలితంగా ఆహారభద్రతపై నీలినీడలు అలుముకున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పటికే యుద్ధ ప్రాతిపదికన హరితహారంతో మొక్కలు వనాల పెంపకం చేపట్టింది. అనావృష్టిని ఎదుర్కొనేందుకు చెరువుల పునరుద్ధరణ దాదా పు పూర్తయ్యింది. పంటల వైవిధ్యీకరణకు బాటలువేసింది. దీంతో పర్యావరణ మార్పులు విపరీతంగా చోటు చేసుకున్న ప్పటికీ, సాగును సజావు గా సాగించేందుకు సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తున్నది. ఒక్క మాట లో చెప్పాలంటే, పర్యావరణ మార్పులను తట్టుకునేందుకు, తెలంగాణ ప్రభుత్వం ముందస్తుగానే తయారైందని తెలుస్తున్నది. వాతావరణ మార్పులతో అభివృద్ధి దేశాల్లో ఆహారధా న్యాల ఉత్పత్తి తరిగిపోతున్నది. మరో రెండు సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత పెరిగి తే దేశంలో ప్రధాన ఆహారపంట వరి ఉత్పాదకత హెక్టారుకు ఒక టన్ను తగ్గిపోనున్నది. 2050 నాటికీ ఒక్క డిగ్రీ ఉష్ణోగ్రత పెరిగినా, దేశంలో మరో ప్రధాన ఆహారపంట గోధుమ ఉత్పాదకత తగ్గిపోతుంది. సాగుకు అనుకూల భూమి తగ్గిపోనున్నది. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటరకాలు సాగుకు పనికిరావు. ఏడాదికి ఒక్క మన దేశంలోనే దాదాపు 70 లక్షల టన్నుల మేర ఉత్పత్తి పడిపోనున్నది. దీనికితోడు ఆకస్మిక వరదలు, వర్షాల లేమి సంభవించనున్నాయి. 2009లో సంభవించిన అననుకూల వర్షాభావ పరిస్థితుల వల్ల, ఒక కోటి 50 లక్షల టన్నుల వరి, 40 లక్షల టన్నుల ఇతర ఉత్పత్తి పడిపోయింది. పర్యావరణ మార్పుల వల్ల, అసాధారణ పరిస్థితులు భారత వ్యవసాయంలో చోటుచేసు కుంటున్నాయి. అసాధారణ వాతావరణ పరిస్థితులున్న దేశాల్లో భారత్ ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉన్నది. ఒక్క 2015లోనే దేశంలో 15 రాష్ట్రాలు వీటి ప్రభావాన పడితే, దాదాపు 33 శాతం పంటల సాగు విస్తీర్ణం దెబ్బతిన్న ది. ఇరువై వేల కోట్ల రూపాయల పైనే రైతులు నష్టపోయారు. పంటల బీమా లాంటి పథకాలతో ఆదుకుంటే తప్ప, రైతు సాగులో నిలబడలేరని భారత హరితవిప్లవ పితామహులు స్వామినాథన్ గుర్తుచేయాల్సి వచ్చిం ది. ఇది దేశ ఆహారభద్రతకు ప్రత్యక్ష హెచ్చరిక. ఎంత త్వరగా పరిష్కారం వెతికితే, అంత త్వరగా దేశం, ఆహార భవిష్యత్తు భద్రంగా ఉంటుంది. తెలుగు రాష్ట్రాలకు మరిన్ని పర్యావరణ సవాళ్లు పొంచి ఉన్నట్లు ప్రపం చబ్యాంకు షాక్ వేవ్స్' నివేదిక తెలుపుతున్నది. పర్యావరణ మార్పుల ప్రభావాన్ని గత 25 ఏండ్లలో అధ్యయనంలో 14 శాతం ప్రజలు పేదరి కం నుంచి బయటపడితే, ఏడాదికి సరాసరిన 12 శాతం ప్రజలు మళ్లీ పేదరికంలోకి నెట్టివేయ బడుతున్నారు. ఎండల తీవ్రత, వర్షాల లేమి వల్ల, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గత 25 ఏండ్లలో 15 వేల మందికి పైగా పేదలు చనిపోయారు. ప్రపంచంలో సూడాన్ దేశం తర్వాత, అత్యధిక మరణాలు జరిగినయి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే. 2030 నాటికీ ఐదు శాతం మేర ఆహారధాన్యాల ఉత్పత్తి పడిపోతుంది. దీంతో పేదరికం పెరుగనున్నది. 2030 నాటికీ పేదరిక నిర్మూలన చర్యలు చేపట్టకపోతే, పేదరికం 30 శాతానికి చేరుకోనున్నది. కరువు, నీటికొరత, తద్వారా పంట నష్టాల వల్ల పంటల దిగుబడులు తగ్గి ఆహారకొరత పెరగనున్నదని నివేదిక తెలిపింది.

***మనోమయః ప్రాణ శరీరోః భారూపః సత్య సంకల్పః***
***ఆకాశాత్మా సర్వకర్మా సర్వకామః సర్వగంధః సర్వరసః***
***సర్వమిదమ్ అభ్యాత్తః అవాకీ అనాదరః? ఇతి హ స్మ***
***శాండిల్యః శాండిల్యః?***
***ఛాందోగ్యోపనిషత్ 3-4-12***

*పరమాత్ముడు మనోమయుడు, ప్రాణశరీరుడు, భారూపుడు, సత్య సంకల్పుడు, ఆకాశాత్ముడు, సర్వ కర్మ, సర్వ కాముడు, సర్వ గంధుడు, సర్వ రసుడు ఇదంతటినీ ఆత్మ వ్యాపించివున్నాడు. ఆయత్మ అవాకీ మరియు అనాదరుడూ అయ్యుంటాడని ఉపాసన చేయవలెనని శాండిల్య మహర్షి ఉపదేశించివున్నాడు. పరమాత్ముడిని ఈ పైనున్న సకల గుణములతో కూడినవాడని శ్రద్ధతో ఉపాసన చేయవలెను. ఆత్మకు మనస్సే ముఖ్యమైన ఉపాధియై వున్నది. మనస్సుయొక్క మూలకమే ఆత్మ యొక్క దర్శనము కావలసివున్నది. మనస్సు ఆత్మకు చాలా సమీపముగా వున్నది. అందువలన ఆత్మ మనోమయు డైవున్నాడు. ఈ విధముగనే ప్రాణుని ఉపాధికలిగినవాడ యినందువలన ప్రాణమయుడూ అయ్యున్నాడు. ఆత్మ చైతన్యస్వరూపుడూ సత్యసంకల్పుడూ అయ్యున్నాడు. ఆకాశము వలె సూక్ష్ముడై ఆకాశాత్మ అయ్యున్నాడు. ఆత్మ వాగాది ఇంద్రియ రహితుడైవుండి అవాకీ అయ్యున్నాడు. ఆత్మ క్రియారహితుడూ అయివున్నాడు. ఈ విధముగా ఆత్మను గూర్చి ఉపాసన చేయవలెను.*

***ఓం శాంతిః శాంతిః శాంతిః?***





*ఈ నెల 26న విశాఖపట్నంకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా కార్యక్రమంలో ఏర్పాట్లులను విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్,టీటీడీ చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి, రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్, జీవీఎంసీ కమిషనర్,నగర మేయర్ హరివెంకట కుమారి,ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు, జిల్లా అధ్యక్షుడు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు లతో కలిసి పరిశీలించారు.*

## శ్రీశ్రీశ్రీ కనకమాంబ అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్




మద్దిలపాలెం (విజయభాను న్యూస్): పాత వెంకోజిపాలెంలో శ్రీశ్రీశ్రీ రాధా కృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ కనకమాంబ అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మ దయ వుంటే అష్టైశ్వర్యాలు వున్నట్లే అని అన్నారు. అమ్మవారి కరుణా కటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో , సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ,సభ్యులు, వైసీపీ శ్రేణులు, భక్తులు పాల్గొన్నారు.

## సమకవి సమయం

### 'స్వర్ణ మందిరం'

సిరపూదుల చిన్నది
భలే, భలే గున్నది రంజుభలేగున్నది
అదినా ఇంటి పేరు అన్నది
స్వర్ణ మంజిరినన్నది
సోకు మీద ఉన్నది
స్వర్ణ మందిరం లాంటి
బ్యాడీ బిల్డింగ్ ఉన్న దానినన్నది
నా కనురెప్పలు ఆర్పనివ్వకుండ ఉన్నది
అయస్కాంతంనన్నది
స్వర్ణమంతా ఉన్నది
నా స్వర్ణ మందిరంలో అన్నది ...॥సిర॥
గజ్జెలు కట్టింది గల, గల లు మ్రోగిస్తున్నది
నర్తకినన్నది - నాట్యమాడుచున్నది
దాహం - దాహం గున్నదంటేను
గుటకలు వేస్తున్నావు
నీ దాహం తీరుస్తానన్నది
జాప్యం చేస్తేను పై అంతస్తుకు ఎక్కుతానన్నను
స్వర్గ సీమ తారలల్లా!
నాలానే తళ్క్ - తళ్కునుంటరు
పై రుచులకు ఎగబాకరనేల
వాళ్లు అదే పనిలో ఉంటరు
బిజీ - బిజీగ ఉంటరు
కాల్‌షీట్ ఉన్నదా అన్నది ...॥సిర॥
ఆ, కట్టె, ఆ, కట్టు చీరనిండా పువ్వులే;
ఏ పువ్వుని ముద్దెట్టాలో తెలియకున్నది
గగన కుసుమమై మెరియాడుచున్నది
జ్యూవెల్లరీ షాపులల్లా! దీని ముందు
భళాదూర్ అన్నవి
ఆ, చూపుల్లో - కైపులు
ఆ, ఒంపుల్లో - సోంపులు
ఆ, గెంతుల్లో - తకదినలు
తల్చుకుంటే - తనివి తీర్చుకోవాలని ఉన్నది ...॥సిర॥

...కవితా రచన
యల్.సిద్ధూ

## పంచాంగం

మాసం :శ్రావణ ; తిథి : ద్వాదశి ఉ.7.54; పునర్వసు ప.2.15; రా.వ.11.04ల 12.49. | బుధవారం 24-08-2022

a **మేషం** : ధనం ఏమాత్రం నిలబెట్టలేక పోయినా ఆర్థిక ఇబ్బంది అంటూ ఏదీ ఉండదు. పాత వస్తువులను కొని ఇబ్బందులను ఎదుర్కొంటారు. ట్రాన్స్‌పోర్టు, ట్రావెలింగ్ రంగాల వారికి కలిసిరాగలదు. దూర ప్రాంతాలకే చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. b **వృషభం** : కొంతమంది సూటిపోటి మాటలు పడ టం వల్ల మానసిక ఆందోళనకు గురవుతారు.సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు పనివారలతో సమస్యలు తలెత్తుతాయి. రిజిస్ట్రేషన్లకు ఇది అనువైన సమయం కాదు. C **మిథునం** : మీరు చేసే పను లకు బంధువుల నుంచి విమర్శలు, వ్యతిరేకత ఎదుర్కొనక తప్పదు. ముఖ్యు లకు బహుమతులను అందజేస్తారు. d **కర్కాటకం** : ప్రముఖులను కలుసుకుని బహుమతులను అందజేస్తారు. మీలోని శక్తి సామ ర్థ్యాలు ద్విగుణీకృతమయ్యే అవకాశం దక్కుతుంది. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది. వృత్తి, ఉద్యోగాలలో వారికి ఆదాయం సంతృప్తి కరంగా ఉంటుంది. ధన లబ్ధి పొందుతారు. e **సింహం** : ప్రైవేటు సంస్థలలోని వారికి ప్రతి విషయంలోనూ ఓర్పు , లౌక్యం అవసరం. మీ అభిరుచులకు తగిన వ్యక్తులతో పరిచయాలు పెంచుకుంటారు. విదేశాలకు వెళ్లడానికి చేయు యత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు పనివారితో చికాకులు ఎదురవుతాయి. ఉద్యో గస్తుల హోదా పెరగడంతో పాటు... బరువు బాధ్యతలు అధికమవుతాయి. f **కన్య** :ప్రభుత్వ కార్యక్రమాలలోని పనులు అను కూలిస్తాయి. స్త్రీలకు షాపింగ్, వ్యవహారాలలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు బోగస్ ప్రకటనలు, కొత్త వ్యక్తుల పట్ల అప్రమత్త అవసరం. గృహంలో చికాకులు తొలగి ప్రశాంతత నెలకొంటుంది. మీ సంతానం కోసం ధనం బాగా వ్యవం చేయవలసి వస్తుంది. g **తుల** : ఇప్పటివరకు విరోధులుగా ఉన్న వ్యక్తలను సుముఖం చేసుకోగలుగుతారు. ప్రేమికులు పెద్దల ఆగ్రహావేశాలకు గురికావలసి వస్తుంది. h **వృశ్చికం** : ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. పెద్దల ఆరోగ్య, ఆహార విషయాల్లో మెళకువ అవసరం. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తినిస్తాయి. i **ధనుస్సు** :వ్యాపా రాల్లో నూతన భాగస్వాములను చేర్చుకునే విషయంలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి వస్తుంది. j **మకరం** : ఉద్యోగస్తుల శక్తి సామర్థ్యాలను అధికారులు గుర్తిస్తారు. మీ శ్రీమతి సలహా పాటించడం చిన్న తనంగా భావించకండి. విద్యా, వైజ్ఞానిక విషయాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. విలాస వస్తువులు అమర్చు కోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. కాంట్రాక్టర్లకు ఇంజనీరింగ్ అధికారుల నుంచి అభ్యం తరరాలెదుర్కోవలసి వస్తుంది. k **కుంభం** : చిన్నాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసు కుంటారు. L **మీనం** : వ్యాపారంలో పెరిగిన పోటీని తట్టుకోవడానికి అహర్నిశలు శ్రమిస్తారు. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. రుణ బాధలు తొలగుతాయి.

# సన్మార్గమే నిర్ధేశం కావాలి




**నిర్దేశం** అనే పదానికి చూపించు, ఆజ్ఞాపించు, సూచించు అని అర్థాలున్నాయి. నిర్దేశకుడు అంటే ఆజ్ఞాపించువాడు, చూపించువాడని అర్థం. దేనిని చూపాలి? ఏం ఆజ్ఞాపించాలి..? అనేవి ఆయా వ్యక్తుల వ్యక్తిత్వాన్ని నిర్దేశిస్తుంది. గీతలో అర్జును డికి మార్గోపదేశం చేయడంతో పాటు తానే మార్గ నిర్దేశం అయ్యాడు కృష్ణ భగవానుడు. ఈ జగత్తులో ప్రతి మానవుడు తాను జీవించే విధానం లేదా కర్మల ద్వారా సమాజాన్ని ప్రేరేపిస్తుం టాడు. కొందరు రచనల ద్వారా, మరికొందరు కళల ద్వారా, ఇంకొందరు వృత్తిద్వారా మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నారు. ప్రకృతిలోని ఇతర జీవరాశులు సైతం తమదైన శైలిలో మార్గనిర్దేశం చేస్తుంటాయి.

సత్యయుగంలో మానవులు షోడష కళలతో సర్వ శ్రేష్టంగా జీవించేలా దేవతలు మార్గనిర్దేశం చేశారు. త్రేతాయుగంలో సైతం మానవులు గౌరవం, సోదరభావంతో మెలుగుతూ సామాజిక విలువలను ఉన్నతపథంలో నిలిపారు. ద్వాపర యుగంలో భక్తిమార్గం సమాజానికి సరైన దిశా నిర్దేశం చేసింది. రుషులు, మునులు, తపోధ నులు.. పరమాత్ముడి గుణగణాలను తెలియజేస్తూ ఎన్నో కావ్యాలను వెలువరించారు. ధర్మగ్రంథా లుగా ప్రాచుర్యం పొందిన ఈ కావ్యాలు నేటికి సామాన్య మానవులకు సైతం మార్గ నిర్దేశం చేస్తున్నాయి.

సాంఘిక జీవనంలో భాగంగా ఉన్న మనం.. ఆ సమాజానికి కీడు తలచడం సరికాదు. ప్రాణికోటి శుభం కోరే పరమాత్ముడి సంతానంగా ఉన్న మనం.. అశుభం కోరడం సమంజసం కాదు. ఎన్ని కష్టాలు ఉన్నా.. మనసా, వాచా, కర్మణా మంచినే కోరాలి. పరమ శివుడు నిర్దేశించిన శ్రీమతం ద్వారా సర్వ సమాజానికి అంతా మంచే జరుగుతుంది. మానవ జీవితంలో ఎదురయ్యే సమస్యలు యుద్ధంలాంటివైతే.. వాటిని ఎలా గెలువగలమో నిర్దేశిస్తూ మరొకరికి మార్గదర్శనం చేయాలి. పలాయన వాదులను చరిత్ర అసమర్థులుగా తేల్చి చెప్పింది. కష్టనష్టాలకోర్చి ముందుకు సాగేవాడే సమర్థుడు. అందుకే స్వామి వికేకానందుడు సమర్థవంతులైన కొందరి జీవితమే చరిత్ర అని వ్యాఖ్యానించారు. బీదవాడుగా జన్మించడం తప్పుకాదు. పేదవాడిగా మరణించడమే తప్పు అంటూ ఓ కవి నిర్దేశించారు. దీన్ని సార్థకం చేసుకున్నవారే సమర్థులు. అలాగని ప్రతి ఒక్కరూ ధనవంతులై పోవాలని కాదు. స్వయంకృషితో ఎదగాలని కవి భావం. ప్రతి వ్యక్తీ తన కుటుంబ పోషణకు సరిపడా ధనం ధర్మమార్గంలో సంపాదించాలి. కాని, అవసరాల కోసం పక్కవాడి పొట్ట కొట్టకూడదు. మాయమాటలు చెప్పి సాయం పొందడం అనైతికం. బీదరికం అనేది జీవిత సామర్థ్యం నిరూపించుకోవడానికి అందిన వరంగా భావించాలి. అందుకు తగ్గట్టుగా ధర్మబద్ధమైన మార్గాన్ని నిర్దేశించుకోవాలి. ఈశ్వరీయ జ్ఞాన యోగాల సంపదను సముపార్జించ కుండా శరీరం వదలడం అంటే మీ జీవనయానం సరైన దిశలో సాగలేదనే అర్థం. వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు ఏది మంచి, ఏది చెడు తెలియజేస్తూ మనుష్యులను ముందుకు నడిపిస్తు న్నాయి. ఆదికాలం నాటి మానవ జీవన విధానం వేదాలలో అక్షర రూపమైందా..? వేదాక్షర రూపాన్ని మానవులు పాత్రగా పోషించి ఇతిహాసం అని అంటున్నారా..? అనేది అసలు ప్రశ్న. అయితే ఈ రెండూ ఒకే చక్రంలో తిరుగుతున్నాయి. ఇందులో ఏది ముందు,

## సంకీర్తన

ఏది తర్వాత అన్న భేదం లేదు. ఈ రెండూ మనుష్య జాతిని సరైన మార్గంలో నడిపిం చడానికి పరమాత్ముడు సృష్టించిన అద్భుతమైన శక్తులే.



# ప్రమాదంలో గాయపడ్డ జనసైనికుడికి రూ.50వేల చెక్కు అందజేత



మాకవరపాలెం (విజయభాను న్యూస్) : ఇటీవల ప్రమాదంలో గాయపడ్డ మాకవర పాలెం మండలం జి.కోడూరు గ్రామానికి చెందిన సఖిరెడ్డి సంతోష్‌కుమార్ అనే జనసైనికుడికి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పంపించిన రూ.50వేల చెక్కును జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఆధ్వ ర్యంలో మాకవరపాలెం మండల జనసేన నాయకులు సమక్షంలో అంద జేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం చేసుకున్నా ప్రతి జనసైనికుడికి భరోసా కల్పించే విధంగా ఏర్పాటు చేసిన పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు. మాకవరపాలెం మండల నాయకులు శేషు మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయనటువంటి బృహత్తర కార్యక్రమంను పవన్ కళ్యాణ్ చేపట్టారని, ఈ కార్యక్రమంలో భాగంగా ప్రమాదవశాత్తు గాయపడితే రూ.50వేలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5లక్షలు ఇన్యూరెన్స్‌ను పార్టీ అందజేయడం జరుగుతుందన్నారు. దీని ద్వారా ప్రతి యొక్క జనసైనికులకు భరోసా కల్పించడం గర్వించదగ్గ విషయమన్నారు.

ఈ కార్యక్రమంలో...

నర్సీపట్నం మండలా ధ్యక్షులు వూడి చక్రవర్తి, నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, కర్రి సంతోష్, కొండ మంగరాజు, మల్ల రామఅచ్చె న్నాయుడు, సఖిరెడ్డి సత్తిబాబు, భీమిలి రాము, టి.సురేష్, స్వామి, ఎస్.నానాజీ, ఎస్ఎస్.కుమార్, రమణ, రాజు, గూడెపు తాతబాబు, గండం దొరబాబు, కొసరాజు, కొప్పాక కళ్యాణ్, కొత్తకోట రామ శేఖర్, శెట్టి శ్రీనివాస్ తది తరులు పాల్గొన్నారు.

# అన్నవరం లో గుర్తు తెలియని మహిళ మృతదేహం



అన్నవరం(విజయభాను న్యూస్) : అన్నవరం నుంచి రైల్వే స్టేషన్ వెళ్లే మెయిన్ రోడ్డు జంక్షన్ దగ్గరలో అపోలో ఫార్మసీ పక్కన ఎవరో గుర్తుతెలియని సుమారు 30 నుంచి 35 సంవత్సరాల వయసు కలిగినటువంటి ఒక మహిళ మృదేహం కనకబడిందని, దాని మీద గ్రామ రెవెన్యూ అధికారి వారు ఇచ్చిన రిపోర్ట్ మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని, ప్రాథమిక సమాచారం ప్రకారం గా ఈమె సుమారు నాలుగు రోజుల నుంచి అన్నవరంలో బిక్షాటన చేస్తూ ఆ వచ్చిన డబ్బులతో జీవిస్తున్నట్లు నిన్న సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో అపోలో ఫార్మసీ ప్రక్కన ఉన్న హెయిర్ కటింగ్ సెలూన్ ముందర పడుకున్నట్లు తెల్లవారుజామున ఆరు గంటలకు తిరిగి సదరు సెలూన్ షాప్ యజమాని వచ్చే చూసి అమ్మాయి చనిపోయినట్లుగా గుర్తించి సదరు విషయాన్ని విఆర్ఓ గారికి తెలియపరచగా వీఆర్వో గారు వచ్చి నిర్ధారణ చేసి తగు చర్య నిమిత్తం అన్నవరం పోలీస్ స్టేషన్ లో రిపోర్ట్ చేయడం జరిగిందని, సదర్ రిపోర్టుపై కేసు నమోదు చేయడం జరిగిందని,ఆ మహిళ వయసు సుమారు 30 నుంచి 35 సంవత్సరాలు ఉంటుందని ఆమె చామన చాయ రంగు కలిగి నాలుగున్నర అడుగుల ఎత్తు ఒంటిమీద ఎరుపు పసుపు నీలం పువ్వుల డిజైన్ కలిగినటువంటి టాప్ నలుపు రంగు లెగ్గిన్ అలాగే లేత గులాబీ రంగు చున్నీ ఉన్నది ముక్కు పుడక ఉంది పసుపు ఆకు పచ్చ రంగు మట్టి గాజులు రెండు చేతులకి కలవు అని స్దానిక పోలీసు వారు తెలియజేసారు.కాబట్టి ఎవరైనా ఈ మహిళ యొక్క వివరాలు తెలిస్తే అన్నవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ 9440 796571 గారికి సమాచారం తెలియపరచవలసిందిగా కోరడమైనదని,ప్రస్తుతం మృతదేహాన్ని తుని ప్రభుత్వ ఆసుపత్రి మార్చిలో భద్రపరచడ మైనదని కాబట్టి ఎవరైనా సదరు మహిళలను గుర్తించిన ఎడల పోలీస్ వారికి వెంటనే తెలియజేయవలసిందిగా కోరుచున్నామని స్దానిక ఎస్సై శోభన్ కుమార్ కోరారు.

# అల్లూరి జిల్లా గ్రామ సచివాలయాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుని సన్మానించిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి







అల్లూరిజిల్లా. విజయభాను. పాడేరు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ, వార్డు సచి వాలయాల ఉద్యోగులసంఘం రాష్ట్ర స్థాయి సత్యవసర సమావేశం విజయవాడ లో నిర్వహించి జిల్లా స్థాయి అధ్యాక్ళులను ఎన్నుకోవడం జరిగింది, కొత్తగా ఏర్పడిన అల్లూరి సీతారామ రాజు జిల్లా అధ్యక్షులు గా పాడేరు మండలం, గొండెలి గ్రామ సచి వాలయంలో సంక్షేమం విద్యాసహాయకుడుగా విధులు నిర్వహిస్తున్న శ్రీ లకే నాని పాత్రుడు ఎన్నికైన సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లాపార్టీ అధ్యాక్ళులు మరియు పాడేరు నియోజకవర్గం శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి తలార్సింగిలో తన క్యాంపు కార్యాలయంలో దుస్సాలువతో ఘనంగా సత్కరించారు,

ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు శ్రీ.డా. నరసింగరావు, ఎంపీటీసీ సభ్యులు శ్రీమతి గిడ్డి విజయలక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా విగ్రహన్ని ఏర్పాటు చేయడం సరికాదు



పరవాడ : జీవిఎంసి 79వ వార్డు సాయినగర్ కాలనీలో ఎటువంటి అనుమతులు తీసుకోకుండా గుర్తు తెలియని వ్యక్తులు రోడ్డు పక్కనే విగ్రహన్ని ఏర్పాటుచేసారు. జివో ప్రకారం రోడ్డుపక్కన ఏటువంటి అనుమతులు లేకుండా విగ్రహం ఏర్పాటు చేయడం సరికాదు అని పలువురు స్దాని కులు గగ్గోలు పెడతున్నారు..ఇప్పటికైనా సంభందిత అదికారులు స్పందించి రోడ్డు పక్కన ఏర్పాటుచేసిన విగ్రహన్ని తొలిగించి యస్ కోలనీలో ఏర్పాటు చేయాలాని స్దానికులు కొరుతున్నారు.

# ఘనంగా టంగుటూరి జయంతి వేడుకలు




దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : స్వాతంత్ర సమరయోధులు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి స్వర్గీయ టంగు టూరి ప్రకాశం పంతులు 151 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రం దేవరాపల్లిలో శాఖా గ్రంథాలయంలో సిబ్బంది, పాఠకులు ఆధ్వర్యంలో, ముసిడి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రకాశం పంతులు జయంతిని పురస్క రించుకొని మంగళవారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం విద్యార్థులకు ప్రకాశం పంతులు జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పెద్దాడ వెంకటరమణ, సత్యారావు, భవాని, పద్మావతి, సుజాత కె.వి.రమణ,అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు




సబ్బవరం (విజయభాను న్యూస్) : మండల కేంద్రంలోని స్థానిక సబ్బవరం శాఖ గ్రంథాలయంలో

మంగళవారం శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారు జయంతి 151వ. వేడుక సందర్భంగా ఎంపీపీ స్కూల్ ఉపాధ్యా యురాలు డిఎన్‌బి కుమారి ముఖ్యఅతిథిగా పాల్గొని టంగు టూరు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర మోదుడు. ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి నిరుపేదకుటుంబలో పుట్టి యువతకు ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఎస్.రాణి. గ్రంథా లయం పాలకులు ఎస్.చందు.కర్రి తేజశ్వరి ఎం.కనక రాజు, గ్రంథాలయాధికారి పివి రమణ ఆధ్వర్యంలో జరిగింది.

# హైమ నేత్రాలయం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం - వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్.ప్రసాద్



అన్నవరం (విజయభాను న్యూస్) : పాయకరావుపేట లో గల గత 12 సంవత్స రాలుగా ఎన్నో వైద్య సేవలు అందిస్తున్న "హైమ నేత్రాలయం" వారి పర్యవేక్షణ లో మంగళవారం శంఖవరం మండలం అన్నవరం గ్రామములో స్దానిక చిన్న రావిచెట్టు సెంటర్ నందు పుర గిరి క్షత్రియ యువత వారి ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పటు చేయడం జరిగింది . ఇందులో భాగం గా 76 మందికి హైమ నేత్రాలయం హాస్పిటల్ అధినేత డాక్టర్.శివ రాజా ప్రసాద్ కంటి పరీక్షలు చేయగా అందులో 32 మందికి కంటికి శత్ర చికిత్స (శుక్లాల ఆపరేషన్లు) చేయాలని తెలిపారు. వీరికి పాయకరావుపేట హైమ నేత్రాలయం నందు ఉచితము గా ఆపరేషన్లు చేసి అలానే మూడు రోజులకు సరిపడా మందులు కూడా ఉచితము గా ఇస్తాము అని డాక్టర్.ప్రసాద్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో సోము. సురేష్,గోడే.గంగాధర్ సోము.సత్తిబాబు, వాసు క్లీనికల్ ల్యాబ్ అధినేత వాసు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ హైమ నేత్రాలయం ద్వారా మరిన్ని సేవలు అందిస్తానని తెలిపారు.

# కళాపురం చిత్ర యూనిట్ సందడి

విశాఖపట్నం : ఆరోగ్యవంతమైన హాస్యం తో కూడిన చిత్రం కళాపురం అని చిత్ర దర్శకుడు కరుణ కుమార్ అన్నారు. కళాపురం చిత్ర యూనిట్ ప్రమోషనల్ లో భాగంగా మంగళవారం నగరంలో సందడి చేశారు. ఈ సందర్భంగా డాబా గార్డెన్స్ లో ఓ హెూటల్ లో విలేకరుల సమావేశం లో దర్శకుడు కరుణకుమార మాట్లాడుతూ పలాస, శ్రీదేవి షోడా సెంటర్ వంటి రెండు సీరియస్ సినిమాలు తర్వాత కళాపురం వినోదభరితమైన తీశామన్నారు. కళాపురం చిత్రం ఇక్కడ అందరూ కళాకారులు అనే టాగలైన్తో విడుదలవుతుందన్నారు. ఈ చిత్రం ఎంతో వినోదాత్మకంగా ఉంటుందని, ఎవరిని కించపరచకుండా, విమర్శించ కుండా, హాస్యంగా రూపొందించమన్నారు. ప్రతి సన్నివేశం హాస్యంతోపాటు మన నిజజీవితంలో జరిగే సంఘటనలు పాత్రల్లో ప్రతిబింబిస్తాయి అన్నారు. ఈనెల 26న ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో విడుదల అవుతుందని ప్రేక్షకులు విజయవంతం చేయాలని కోరారు. చిత్ర హీరో, కమెడియన్ సత్యం రాజేష్ మాట్లాడుతూ కళాపురం చిత్రం అత్యంత సరదాగా ఉంటుందన్నారు. మన నిజ జీవితంలో జరిగే సంఘటనలు ప్రేక్షకులు కళ్ళకు ప్రతిబింబించేలా దర్శకుడు రూపొందించారని చెప్పారు. చిత్ర హీరోయిన్ లు సంచిత, కాశీమరఫి మాట్లాడుతూ ఈ చిత్రం లో తమకు మంచి పాత్రలో నటించామని, తగిన గుర్తింపు వస్తుంది.

# ఎస్.సి.ఆర్. డబ్ల్యూ.ఏ భీమిలి యూనిట్ సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ ఈ నెల 28న జర్నలిస్టులకు పునఃశ్చరణ తరగతులు

**-ఎస్.సి.ఆర్. డబ్ల్యూ.ఏ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్**

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సరికొత్త పంథాలో సభ్యులకు నూతన గుర్తింపు కార్డులను రూపొందించింది.ఈ మేరకు భీమిలి యూనిట్ సభ్యులకు ఎస్.సి.ఆర్.డబ్ల్యూ.ఏ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ చేతుల మీదుగా అసోసియేషన్ ఐడీ కార్డులను అందజేసారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే ఎస్.సి.ఆర్.డబ్ల్యూ ఏ నిజమైన సభ్యులను గుర్తించడానికి రెండు బార్ కోడ్ లతో కూడిన ఐడీ కార్డులను తయారు చేయడం జరిగిందన్నారు. సభ్యుల సంక్షేమమే ద్యేయంగా కొత్త ప్రణాళికలను రూపొందించి కార్యక్రమాలను సిద్ధం చేశామని అన్నారు ముఖ్యంగా సభ్యులకు వృత్తి నైపుణ్యత పెంపొందించడానికి ఈ నెల 28న పునఃశ్చరణ తరగతులను ఏర్పాట్లు చేస్తున్నామన్నారు..ప్రతీ ఒక్కరూ పునఃశ్చరణ తరగతులను ఉపయోగించుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవలన్నారు.అసోసియేషన్ కార్య క్రమాలు దిగ్విజయంగా జరగడానికి సహకరిస్తున్న సభ్యు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి కాళ్ళ సూర్యప్రకాష్ (కిరణ్),ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎల్లాజీరావు,భీమిలి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమణ ప్రసాద్, కార్యదర్శి కిషోర్, కోశాధికారి జి. శ్రీనివాసరావు, సభ్యులు మోహన్ రావు, కుమార్, శ్రీనివాస్, సూర్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

భీమునిపట్నం (విజయభాను న్యూస్) కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎపి రాష్ట్ర యాత కార్పొరేషన్ వెల్ఫేర్ & డెవలప్మెంట్ డైరెక్టర్ బాడిత బోయిన రాములప్పుడు ఉమ్మడి విశాఖ జిల్లా కో ఆర్డినేటర్, టిటిడి చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి కి ఒక ప్రకటనలో తెలిపారు. యాత కార్పొరేషన్ కు బడ్జెట్ కేటాయించాలనీ,ఎక్స్ గ్రేషియా పునరుద్ధరిం చాలనీ, కల్లుగీత సమయంలో ప్రమాదం జరిగి మరణిస్తే 10 లక్షల రూపాయలు, గాయపడిన వారికి 5లక్షల రూపాయలు, కుటుంబంలో వారికి కూడా ఈవిధంగా అందేటట్లు చేయాలనీ, జిఓ నెంబర్ 560 ప్రకారం తాటి,ఈత,ఖర్జూరం తోటలకు ఎన్.ఆర్.ఈ.జి.ఎస్.ద్వారా ప్రభుత్వ భూములలో చెట్లు పెంపకానికి నిధులు కేటాయిస్తారనీ,నీరా పరిశ్రమలకు నిధులు కటాయిస్తారనీ, వృత్తి లేని సమయంలో అంటే జూలై, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు కల్లుగీత కుటుంబాలకు పరిహారం చెల్లించాలని ఆ ప్రకటనలో కోరారు.

# ప్రెస్ మీట్ అంటే అర్థం ....?

అచ్చుతాపురం ( విజయభాను న్యూస్ ) : ప్రజలకు నిజాలు రాయాల్సిన సందర్భంలో పరిశ్రమల ప్రతినిధులు , నాయకులు, అధికారులు వాట్సాప్ లో పంపిన సందేశాలను వార్తలు వ్రాసుకునే పరిస్థితిని ప్రెస్ మీట్ (విలేకరుల సమావేశం) అంటే ఎలా... ? విలేకరులందరినీ పిలవకుండానే ప్రెస్ మీట్ అంటూ వచ్చిన వార్తలు చర్చనీయాంశం అయ్యాయి . ఒకరిద్దరూ విలేఖర్లను పిలిచి ప్రెస్ మీట్ అంటే ఎలా..? ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా పేరున్న పత్రిక వ్యవస్థకు విలువ ఏంటి ... ? వాట్సాప్ ద్వారా పంపించే సందే శాలను వార్తలు రాయవలసిన పరిస్థితి ఏర్పడిందా అన్న వాదనలు వినిపిస్తున్నాయి . చూసింది , విన్నది ప్రజలకు నిజాలు రాయాల్సిన సందర్భంలో పరిశ్రమ ప్రతినిధులు వాట్సాప్ సందేశం ద్వారా చెప్పిందే రాయవలసిన పరిస్థితికి రావడం బాధాకరం. పరిశ్రమలకు మంత్రులు , అతిథిలు సందర్శించినప్పుడు , ముఖ్యమైన వార్తలు విషయంలో కూడా విలేకరులు వాట్సాప్ సందేశాలకే పరిమితం కాకుండా ఉన్నది ఉన్నట్టుగా రాద్దాం.

# సేఫ్టీ పాటించని కంపెనీపై చర్యలు తీసుకోవాలి -గనిశెట్టి డిమాండ్



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడమండలం ఫార్మసిటీలో సోమవారం రాత్రి ఆప్తోమ ఆష్డమస్ పరిశ్రమలో రిసీవర్ పైప్ లైన్ నుంచి థైనాల్ క్లోరైడ్ రసాయనం లీక్ అవడంతో దట్టంగా పొగలు పరిశ్రమను చుట్టుముట్టిందని సిఐటియు జిల్లా కార్యదర్శి గని శెట్టి సత్యనారాయణ మంగళవారం పత్రిక విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొడక్షన్ బ్లాక్ వన్ లో పై అంతస్తులో ఉన్న రిసీవర్ పైపులైనుకు రంధ్రం ఏర్పడి థైనాల్ క్లోరైడ్ రసాయనం లీక్ కావడంతోగాలిలో కలిసిపోవడంతో ఒక్కసారిగా పొగ రూపంలో చుట్టూ ఉన్న పరిశ్రమలను కమ్మేసిందని అన్నారు .పరిశ్రమంలో ఉన్న భద్రత సిబ్బంది ఇతర పరిశ్రమంలో ఉన్న భద్రత సిబ్బంది సహకారంతో ఈ రంధ్రాన్ని మూసివేయడానికి చర్యలు చేపట్టడం తో అదుపులోకి వచ్చే ఒకసారిగా వాయువులు పరిశ్రమతో పాటు పక్కనే ఉన్న పరిశ్రమలకు అప్పగించడంతో ఏం జరిగిందో తెలియలేని ఆందోళనకర పరిస్థితి ఏర్పడిందని దీనిపై జిల్లా అధికారులు సమగ్ర విచారణ చేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు. నిత్యం పరిశ్రమలో భద్రత ఆడిట్ నిర్వహించకపోవడం వలన మెయింటినెన్స్ సక్రమంగా లేకపోవడం వలన ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తు న్నాయని గనిశెట్టి అన్నారు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## బీసీల అభ్యున్నతకు కృషి చేసిన రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్యకు ఘన స్వాగతం పలికిన బీసీ సంఘ సభ్యులు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకాకుళం జిల్లాలో జరగబోయే బీసీ మీటింగ్ కు హాజరైన రాజ్యసభ సభ్యులు బీసీ సంఘాలకు పెద్దదిక్కు అయినటువంటి ఆర్ కృష్ణయ్యని ఉదయం విశాఖ విమానాశ్రయంలో మన ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం తరపున మర్యాదపూర్వకంగా కలిసి బీసీల అభ్యుదయం కోసం అలుపెరగకుండా పోరాటం చేసిన ఆర్ కృష్ణయ్యకి రాజ్యసభ సభ్యులుగా నియ మించినందుకు గాను విశాఖ విమానాశ్రయంలో ఆయనకు ఘన స్వాగతం పలుకుతూ మన బీసీ సంక్షేమ సేవా సంఘం తరపున శాలువాతో సత్కరించి సంఘం సభ్యులందరికీ సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొణతాల శ్రీనివాస్ మన సంఘం యొక్క విధివిధానాల కోసం పూర్తిగా వివరించడం జరిగింది. కృష్ణయ్య మిక్కిలి సంతోషించి తన వంతు సహాయ సహకారాలు మన సంఘానికి అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే భవిష్యత్తులో జరగబోయే మన సంఘం యొక్క బీసీ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేయాలని చెప్పి సంఘము సభ్యులందరూ కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రముఖ బీసీ నాయకులు పితాని ప్రసాద్, సంఘ ఉపాధ్యక్షురాలు ఆలేటి హేమలత, సంఘం అదనపు ప్రధాన కార్యదర్శి కోటా రమేష్, సంఘం కార్యదర్శి దాడి అన్నపూర్ణ, పార్లమెంట్ కమిటీ కార్యదర్శి పి.సత్య నారాయణ చారి, దక్షిణ నియోజకవర్గం కార్యదర్శి కె.కాత్యాయని, తూర్పు నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్. ఎల్.చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీఎల్ఎన్ఎస్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల కి దివీస్ సంస్థ ఆర్ఓ వాటర్ ప్లాంట్ అందజేత




భీమునిపట్నం (విజయ భాను న్యూస్) : భీమిలి మండలం చిప్పాడు లో ఉన్న దివీస్ సంస్థ స్థానిక ఎస్వీఎల్ఎన్ఎస్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల కి 1,20,000 విలువైన ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను దివీస్ జి ఎం వై.యస్. కోటేశ్వరరావు అందజేశారు భీమిలి మండలం లో ఉన్న ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 500 మంది విద్యార్థిని విద్యార్థులు ఇక్కడ చదువుకుంటున్న వారందరికీ ఈ యొక్క ఆరో ప్లాంట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మంజుల మాట్లాడుతూ కళాశాలకు గ్రౌండ్ లెవెలింగ్ కు దివీస్ సంస్థ గతంలో 3.5 లక్షలు వెచ్చించి దివిసువారు ఎంతో సహకారం అందించారని అలాగే ఆరో ప్లాంట్ ను అడగగానే వెంటనే ఇచ్చి నందుకు దివీస్ యాజమాన్యానికి విద్యార్థిని విద్యార్థులు కృతజ్ఞతలు చెప్పారు అలాగే భవిష్యత్తులో దివీస్ వారు మా కాలేజీలో 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్ మరియు ఇతర క్రీడల నిమిత్తం అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ధివిస్ సంస్థ వారిని కోరుతున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల పి ఈ టి గౌరీ శంకర్, దివీస్ సి ఎస్ ఆర్ మేనేజర్ డి.సురేష్ కుమార్, ప్రతినిధులు ఫణి, శేఖర్ బాబు, పైడినాయుడు తదితరులు పాల్గొన్నారు.

### ఆశా కార్యకర్తలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాడ్యుటీ ఇవ్వాలి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్

విశాఖపట్నం : ఆరోగ్య రంగంలో విశేష సేవలందిస్తున్న ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత,రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యం కల్పించాలని సీఐటీయూ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కే.ఎస్వీ.కుమార్ డిమాండ్ చేశారు. ఈ రోజు కంచరపాలెం బియెన్నర్ ఆఫీస్ లో జరిగిన ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. కోవిడ్ సమయంలో ఆశాలు తమ ప్రాణాలు సహితం లెక్క చేకుండా పనిచేసారాన్నరు.

## ఉత్సాహంగా.. రక్తదానం చేసిన యువత..

### వివేకానంద సంస్థ.. మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రముఖ సంఘ సేవ సేవకులు, నిత్య అన్నదాతలు కంచర్ల రామ్ ప్రసాద్ జన్మ దినోత్సవం సందర్భంగా విశాఖ, పాతనగరంలో ఉన్న వివేకానంద సంస్థలో ఎవిస్ రాజా బ్లడ్ బ్యాంక్ సహ కారంతో. మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాన శిబిరంకు.. యువత నుంచి విశేష స్పందన వచ్చింది.. వివేకానంద సంస్థ సభ్యులతో పాటు.. యువతీ యువకులు ఉత్సాహంగా రక్తదానం చేశారు. అనాధలు, వలస కార్మికులు, నిరుపేదలకు నిత్య అన్నదాతలు కంచర్ల రామ్ ప్రసాద్, అన్నపూర్ణ దంపతులు, సోదరుడు కంచర్ల రాంగోపాల్ తదితరులు ఘనంగా అన్నదానం చేశారు. విద్యార్థులకు.. స్కూలు బ్యాగులు, స్టేషనరీ సామాగ్రి అందజేశారు. వివేకానంద అనాథ ఆశ్రమంలోని వృద్ధులకు.. దుప్పట్లు, వస్త్రాలు పంపిణీ చేశారు.వివేకానంద సంస్థ మహిళా సభ్యులకు గృహోపకరణాలు అందజేశారు..ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడినప్పుడు..సకాలంలో.. "రక్తం" అందక ఎంతోమంది ప్రాణాలు విడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు..ప్రమాదాల బారిన పడినప్పుడు..రక్తం కోసం వారి కుటుంబ సభ్యులు బ్లడ్ బ్యాంకుల చుట్టూ.. ఆసుపత్రుల చుట్టూ.. తీవ్రమైన ఆందోళనతో.. తీవ్రమైన ఒత్తిడితో.. తిరుగుతున్నారని విచారం వ్యక్తం చేశారు. అటువంటి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత సమాజంలో ఉన్న ప్రతీ ఒక్కరు పైన ఉందని ఆయన వ్యాఖ్యానించారు. దురదృష్ట వశాత్తు.."రక్తదానం"పై మన సమాజంలో అనేక అపోహలు అపార్థాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రక్తదానం చేసి.. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలను కాపాడి.. "ప్రాణదాతలు" కావాలని విజ్ఞప్తి చేశారు. రక్తం దానం చేయడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పా రావు పేర్కొన్నారు. ఇప్పటివరకు 114 సార్లు రక్తదానం చేశానని, సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నానని స్పష్టం చేశారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై బాదుడే బాదుడు

- దశల వారి మద్యపానం నిషేధం ఎక్కడ..?
- మద్యపానం నిషేధం చేస్తామని ఎక్కడ చెప్పలేదని మంత్రులు మాట్లాడం సిగ్గుచేటు..?

డి సొలములు, డి గొందురు, దొడ్డిపల్లి గ్రామలో బాదుడే బాదుడు కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి




అల్లూరి జిల్లా.విజయభాను.పాడేరు. : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై బాదుడే బాదుడు.. దంచుడే దంచుడు అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిందని పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఎద్దేవా చేశారు. మంగళవారం పాడేరు మండలం ఇరడపల్లి పంచాయతీ డి సొలములు, డి గొందురు,పంచాయతీ, దొడ్డి పల్లి వంజంగి పంచాయితీలలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెరిగిన విద్యుత్ చార్జీలతో పాటు విద్యుత్ కోతలకు రాష్ట్ర ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు. ఉప్పు నుండి పప్పు వరకు డీజిల్ పెట్రోల్ నిత్యవసరాల ధరలు బాదుడే బాదుడు చేస్తూ సామాన్యుడు బతకడానికి కష్టమాయే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు.జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో అన్ని రంగాలను నాశనం చేశారని ధ్వజమెత్తారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మద్య పానం నిషేధమని, మద్య పానం నిషేధం చేయలేదన్నారు.

మహిళలకు అండగా ఉంటానని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి మద్యం ధరలు పెంచి ఇంటినే గుల్ల చేసే పరిస్థితి నేడు తీసు కొచ్చాడన్నారు.గతంలో ప్లినర్లు పెట్టి దసలవారీగా మద్యపానం నిషేధం చేస్తానని చెప్పి నేడు నేను మద్య పానం నిషేధం చేస్తానని చెప్పడం లేదని వారి మంత్రులుచేత మాట్లాడించడం చాలా విడ్డూరంగా ఉందని ఆమె అన్నారు.

ఈరోజు మద్యం షాపులన్నీ ప్రభుత్వ పరం చేసుకొని, జె బ్రాండ్స్ పెట్టి రేట్లు పెంచి అదికూడా సరిపోక బారులు అంటూఏదైతే మీ వైసీపీ బడాబాబుల ఉన్నారో వారంతా కోట్లకు పడగెత్తి వేలం పాటలు పెట్టుకొంటున్నారో ఇంతకన్నా చిగ్గుచేటు మరొకటి లేదని అన్నారు. ఒక చేతితో సంక్షేమ పథకాలు ఇస్తూనే మరోవైపు లాక్కుంటున్నారని ఆమె ఎద్దేవా చేస్తారు. ఇప్పుడు మీ మాయ మాటలు వినే ప్రజలు ఎవరూ లేరని రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని గెలిపించి ముఖ్యమంత్రి చేసుకుంటామని పాడేరు నియోజకవర్గం లో తెలుగుదేశం జెండా ఎగరేస్తామన్నారు.ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గబ్బాడ సింహాచలం,తెలుగు దేశం పార్టీ యువనాయకులు బుక్క జగదీష్, కూడా రాజేష్, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలను అన్ని విధాలా ఆదుకుంటాం : డిప్యూటీ సీఎం బూడి





కె. కోటపాడు /దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : ప్రభుత్వానికి ఎన్ని కోట్లు భారమైన నిరుపేదలను ఆదు కోవడంలో వెనకాడబోమని ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు బూడి ముత్యాల నాయుడు అన్నారు. కే కోటపాడు మండలంలోని ఆర్ వై అగ్రహారం పంచాయతీ శివారు పోతనవలస, ఉగ్గిన వలస గ్రామాలలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మరుమూల గ్రామాలలో ఉన్న ప్రజానీక అవసరాలు తెలుసుకుని, ప్రభుత్వ పరంగా వారికీ కావలసిన సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందేలా చూడడమే సీఎం జగన్ లక్ష్యమన్నారు.రెండు గ్రామాలలో ప్రతి ఇంటికీ వెళ్లి వారి సమస్యలను వింటూ సత్వరమే వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో బాలలతో ముచ్చటించి, వారికి అందిస్తూ పోషక ఆహారం, వారి పర్యవేక్షణను పరిశీలించారు. అనంతరం నూతన అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు స్వయంగా పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు . అవ్వ తాతలను ఆప్యాయం పలకరిస్తూ వారి యోగ క్షేమాలను తెలుసుకున్నారు. పలువురు దివ్యాంగులను కలిసి వారికి నేనున్నానని భరోసా కల్పించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మండుటెండలో కూడా ప్రజాదరణ తగ్గకపోవడంతో ముత్యాల నాయుడు నూతన ఉత్సాహంతో తీవ్ర ఎండను కూడా లెక్కచేయకుండా ప్రజల మధ్య గడిపారు.

ఈ కార్యక్రమంలో కోటపాడు జెడ్పీటీసీ ఈర్లే అనురాధ, ఎంపిపి రెడ్డి జగన్ మోహన్, ఎమ్మార్వో, ఎంపిడిఒ, మండల, గ్రామ స్థాయి అధికారులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల కష్టాలు తీరేది ముఖ్యమంత్రి జగన్ తోనే




గాజువాక(విజయభాను న్యూస్): నియోజకవర్గంలో జీవీఎంసీ 64వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగుతుంది.

వార్డు లోని కొంగ పాలెం గ్రామాల్లో ప్రతీ గడపకు వెళ్లి ఈ మూడేళ్ళ పాలనలో ప్రజలకు ఎంత లబ్ధి చేకూర్చామో అని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డిలు వివరించారు. స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించేలా అధికారులకు ఎమ్మెల్యే నాగిరెడ్డి ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో 64వ వార్డు వైకాపా అధ్యక్షుడు దర్మాల శ్రీను,శానిటరి ఇన్స్పెక్టర్, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లతో పాటు స్థానిక వైసీపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఎస్.ఎఫ్.ఐ విద్యార్థుల అరెస్టుకు ఖండన

అల్లూరిజిల్లా. విజయభాను. పాడేరు.న్యాయసమ్మతమైన సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాపితంగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ఎస్.ఎఫ్. ఐ నాయకులను అరెస్టు చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కమిటీ ఖండిస్తున్నది. అరెస్టు చేసినవారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నది.తరగతుల విలీనం నిలుపుదల చేయాలని, పాఠ్యపుస్తకాలు తక్షణమే అందించాలని, మెస్ ఛార్జీలు పెంచాలని, పెండింగ్ లో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని తదితర సమస్యలపై పలు విద్యార్థిసంఘాలు రాష్ట్రవ్యాపితంగా విద్యాసంస్థల బంద్కు పిలుపునిచ్చాయి. సమస్యలు పరిష్కరించేందుకు ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిర్బంధం ప్రయోగించి వివిధ ఏజెన్సీ ప్రాంతాల్లో ముందస్తు గా పాడేరు లో అరెస్టులు చేయడం గర్హనీయం.ఈ సందర్భంగా పాడేరులో అరెస్టయినవారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం. పార్శు, జిల్లా ఉపద్యక్షుడు పి.చిన్న రావు, జిల్లా నాయకులు పి. సింహాద్రి,పి.లోకేష్,డి. పాపారావు,పి.వరహాల బాబు జూనియర్ కాలేజి మైదానం లో అక్రమంగా అరెస్టు చేసి పాడేరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. హుకుంపేట, పాడేరు లో ర్యాలీ నిర్వహిస్తున్నా విద్యార్థులను భయపెట్టడం, అడ్డుకోవడం దారుణం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి తగదు. పాడేరు పోలీస్ స్టేషన్ లో అరెస్టు చేసిన విద్యార్ధి నాయకుల పోన్ లాగేసుకుని నేలపై కుర్చుబెట్టడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శన ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా విద్యార్థి సంఘాలతో చర్చించి న్యాయ సమ్మతమైన వారి సమస్యల్ని పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఐ(యం) అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది.



### ఈ నెల 25, 26 వ తేదీలలో కేంద్ర మంత్రి మురళీ ధరన్ పర్యటన

భీమునిపట్నం : స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీమిలి నియోజక వర్గం కో-ఆర్డినేటర్ కంటుభుక్త రామానాయుడు అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు విశాఖ జిల్లా ప్రవాస్ యోజన సంయోజక్ మంత్రులు జిల్లాలో పర్యటించే కార్యక్రమానికి ఇన్ చార్జ్ ఎన్ విజయానందరెడ్డి ముఖ్య అతిదిగా పాల్గొని భీమిలి నియోజకవర్గంలో ఈ నెల 25, 26 వ తేదీలలో జరగనున్న కేంద్ర మంత్రి మురళీ ధరన్ పర్యటన వివరాలను తెలియజేశారు. భీమిలి నియోజకవర్గంలో బి జే పీ బలోపేతం చేయడం కోసం తరచూ కేంద్ర మంత్రి పర్యటనలు వుంటాయని, వచ్చే 25 వ తేదీన పి ఎం పాలెం లో వున్న సాంకేతిక ఇంజనీరింగ్ కాలేజ్ లో విధ్యార్థులను కలవనున్నారు. తర్వాత అజాదీ కా అమ్రుత్ మహోత్సవం లో బాగంగా పాండ్రంగి లో వున్న విప్లవ వీరుడు అల్లూరి సీతారామ రాజు జన్మ స్థలాన్ని సందర్శించనున్నారు. తర్వాత పద్మనాభంలో వున్న మొదటి ప్రపంచ యుద్ద అమరుల స్తూపాన్ని సందర్శించనున్నారు. ఈ కార్యక్రమంలోకిసాన్ మోర్చ ఉత్తరాంధ్ర సోషల్ మీడియా కన్వీనర్ పీవీవీ ప్రసాద్ రావు పట్నాయక్,వాసుపల్లి శ్రీహరి, ఉప్పాడ అప్పారావు, కంటుభుక్త సునీత, బండారు అనిల్ కుమార్, శీరపు రామలక్ష్మి , పోలుభోతు విజయ, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ సాగర తీరం అందాల తీరంగా మారనుంది

- సీఎం జగన్ చొరవతో పర్యాటకంగా విశాఖ అభివృద్ధి
- ప్రపంచ పటంలో 28 కిలోమీటర్ల దారి పొడవున సముద్రం ఉన్న ఏకైక నగరం
- సాగర తీరం క్లీనింగ్ బాధ్యత పార్లే సంస్థకు



మద్దిలపాలెం(విజయభాను న్యూస్): విశాఖ సాగరతీర ప్రాంతంపరిశుభ్రంగా ఉండాలని పార్లే ఫర్ ఓసన్ సంస్థ తో ఎంఓ యు ప్రభుత్వం కుదుర్చుకోనుందని ఉమ్మడి విశాఖ జిల్లా సమన్వయ కర్త వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. విశాఖపట్నం జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సముద్రంలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థలను తొలగించడం పై ఎం ఓ యు జరగనుందని పేర్కొన్నారు. మైక్రోసాఫ్ట్ సంస్థ శిక్షణ ఇచ్చిన 7200 మందికి సర్టిఫికెట్లను సీఎం చేతుల మీదగా అందించనున్నరని ఆయన తెలిపారు. అయితే ఈనెల 26 తేదీన విశాఖలో సీఎం పర్యటిస్తు నట్లు తెలిపారు.సీఎం పర్యటన విజయవంతంపై పార్టీ నాయకులతో చర్చించినట్లు వైవి సుబ్బారెడ్డి తెలిపారు .

ఈ కార్యక్రమంలో వైకాపా విశాఖ జిల్లా అధ్యక్షుడు అవంతి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీలు వంశీకృష్ణ శ్రీనివాస్,వరుదు కళ్యాణి,శాసనసభ్యులు అదీప్ రాజ్, భాగ్యలక్ష్మి , సమన్వయ కర్తలు కె.కె రాజు, అకరమాని వెంకటరావు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్, జిల్లా పరిషత్ చైర్మెన్ సుభద్ర పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.



టంగుటూరి ప్రకాశం పంతులు 151 వ జయంతి సందర్భంగా విశాఖపట్నం వై.సి.పి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లాల రీజనల్ కో- ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి మంత్రి గుడివాడ అమర్ నాథ్, నగర మేయర్ హరి వెంకట కుమారి, పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు కరణం ధర్మశ్రీ, మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్, ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి, వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్, వి.ఎమ్.ఆర్.డి.ఎ. చైర్మన్ అక్కరమాని విజయ నిర్మల తదితరులు.

# ముడసర్లోవ స్థల పరిరక్షణకు శ్రీకారం

- నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ముడసర్లోవ స్థల పరిరక్షణకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలసి ముడసర్లోవ ప్రాంతంలో రక్షణ గోడ నిర్మించుటకు సిద్ధం చేసిన ప్రాజెక్టు నివేదికను పరిశీలించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ముడసర్లోవ ప్రాంతం అన్యాక్రాంతం కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సుమారు 9 కోట్ల రూపాయలతో 7 కిలోమీటర్ల రక్షణ గోడ నిర్మించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని త్వరలోనే శంకుస్థాపన కూడా చేస్తామని తెలిపారు. అంతేకాకుండా ఈ ప్రాంతాన్ని సుమారు 200 కోట్ల రూపాయలతో ఇంటర్నేషనల్ పార్కుగా అభివృద్ధి చేయుటకు ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేశామని తెలిపారు. ఈ పార్కులో బయో డైవర్సిటీ పార్కు, మియావాకి పార్కు, హెర్బల్ పార్కు, బటర్-ఫ్లై పార్క్, బొటానికల్ పార్క్, బర్డ్స్ పార్కు మొదలైనవి అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ముడసర్లోవ మొత్తం ఆయకట్టు 836.38 ఎకరాలని, దీనిలో బిఆర్టిఎస్ రహదారికి 97 ఎకరాలు, గోల్ఫ్ క్లబ్ కు 112 ఎకరాలు, అటవీ శాఖ, పోర్టు ట్రస్ట్ కు, 120 ఎకరాలు, రైల్వే కు 52 ఎకరాలు, విద్యుత్తు, ఎస్సీ ఎస్టీ కాలనీలకు 120 ఎకరాలు పోను మిగిలిన 286 ఎకరాలు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. విశాఖ నగరంలో ఖాళీ స్థలాలను అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించేందుకు జగనన్న ప్రభుత్వం ఎప్పుడూ ముందే ఉంటుందని తెలిపారు.

అనంతరం 11 వార్డులో పినాకిల్ హాస్పిటల్ ప్రక్కన సుమారుగా రెండు ఎకరాలు ఖాళీగా బహిరంగ ప్రదేశం సర్వే చేపట్టి చుట్టూ రక్షణ గోడ నిర్మించి రెండు ప్రధాన గేట్లు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజనీర్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిలాని దిలీప్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సిబ్బంది పాల్గొన్నారు.



విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ మరియు తి.తి.దే చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి.

## భారత్ ప్రపంచంలోనే నంబర్ 1 అవుతుంది: సింధియా

దిల్లీ: ఉక్కు ఉత్పత్తి లో భారత్ త్వరలోనే ప్రపంచ నంబర్ వన్‌గా అవతరిస్తుందని కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా విశ్వాంసం వ్యక్తంచేశారు. ప్రస్తుతం ఉక్కు ఉత్పత్తిలో చైనా తొలి స్థానంలో ఉండగా.. భారత్ ఆ తర్వాతి స్థానంలో కొనసాగుతోంది. భారతీయ ఖనిజాలు, లోహాల రంగంపై దిల్లీలో సంయుక్తంగా ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. కేంద్ర గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసిన అనంతరం సింధియా ప్రసంగించారు. ఉక్కు దిగుమతిదారుగా ఉన్న భారత్ ఆ స్థానం నుంచి ఎగుమతి చేసే స్థాయికి ఎదిగిందన్నారు. దేశంలో తలసరి ఉక్కు వినియోగం 2013-14లో 57.8కిలోలు ఉండగా.. ప్రస్తుతం అది 78 కిలోలకు పెరిగిందని పేర్కొన్నారు. 2030 నాటికి 300 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తిని సాధించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొందని తెలిపారు. ఉక్కు అనేది ఆర్థిక, మూలధన, మౌలికసదుపాయాల వృద్ధిలో ఎంతో కీలకమన్నారు. అలాంటి ఉక్కు రంగంలో భారత్‌ను మరింత శక్తిమంతంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు.

# సింహాద్రినాధుడు మహిమాన్వితుడు

- గవర్నర్ కు అప్పన్న చందన ప్రసాదం,శేష వస్త్రము, జ్ఞాపిక, ఆలయ చరిత్ర పుస్తకాలు బహుకరణ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సింహాచలం శ్రీ వరాహాలక్ష్మీనృసింహస్వామి అత్యంత మహిమాన్వితుడని రాష్ట్ర గవర్నర్ భిష్వభూషణ్ హరిచందన్ అన్నారు. వరాహా, నారసింహ అవతారాలుతో కూడిన ఆ సింహాద్రినాధుడిని దర్శించుకోవడం భక్తులంతా తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తారన్నారు. ఇటీవలే తాను కూడా సింహాచలం క్షేత్రాన్ని సందర్శించి ఆ స్వామిని దర్శించుకోవడం జరిగిందని గవర్నర్ గుర్తు చేసుకున్నారు. ఈ మేరకు మంగళవారం విజయవాడలోని రాజ్ భవన్ లో గవర్నర్ హరిచందన్ ను అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు దంపతులు మర్యాద పూర్వకంగా కలుసుకొని ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా శ్రీనుబాబు సింహాద్రినాధుడి చందనోత్సవం విశిష్టతను తెలియజేస్తూ అప్పన్న చందనం ప్రసాదాన్ని అందజేశారు. శేష వస్త్రం సమర్పించారు.. అంతేకాకుండా ఆలయ చరిత్రను విపులంగా తెలియజేసే అంశాలుతో పాటు శ్రీ సింహాద్రినా రసింహ స్త్రోత్రమంజరి పుస్తకాలను శ్రీనుబాబు దంపతులు గవర్నర్ కు బహుకరించారు. సింహాద్రినాధుడి జ్ఞాపికను అందజేశారు. వరహా నరసింహ, చందనోత్సవం, నిజరూపం..నిత్య రూపం విశిష్ఠతను విపులము గా అడిగి తెలుసుకున్నారు..ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ సింహాచలం గ్రామంలో జన్మించడం తన పూర్వజన్మసు కృతంగా భావిస్తున్నామన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ అప్పన్న క్షేత్ర మహత్యంకు సంబంధించి మరింత ప్రచారం కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. భక్తుల్లో మరింతగా ఆధ్యాత్మిక భక్తిభావాలు పెంపొందించే విధంగా తమ ధర్మకర్తల మండలి పూర్తి స్థాయిలో కృషి చేస్తుందన్నారు. ఇటీవల ఆలయానికి భక్తులు తాకిడి ఘననీయంగా పెరిగిందన్నారు. గవర్నర్ ను కలిసి సింహాద్రినాధుడి చందనం ప్రసాదం , శేషవస్త్రం, జ్ఞాపిక అందజేయడం సంతోషం కలిగించిం దన్నారు.

# పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛ సాగర్ సురక్షిత్ సాగర్




విశాఖపట్నం (విజయభాను న్యూస్): ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరుకు కేంద్ర భూగర్భ మంత్రిత్వశాఖ మరియు ఇతర శాఖలు స్వచ్ఛందసంస్థలు మరియు పౌర సమాజం సంయుక్తంగా దేశవ్యాప్తంగా ఉన్న 75 బీచ్ లను పరిశుభ్రం చేసేందుకు స్వచ్ఛ సాగర్ సురక్షిత్ సాగర్ , క్లీన్ కోస్ట్ సేఫ్ సీ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. దేశంలోనే మొదటిసారిగా 7500 కిలోమీటర్ల పొడవైన తీర ప్రాంతాన్ని పరిశుభ్రం చేసేందుకు ఈ కార్యక్రమానికి ప్రధాని పిలుపునిచ్చారు.

జులై 5 - 2022న ప్రారంభమైన ఈ కార్యక్రమం ప్రపంచ తీరప్రాంత పరిశు భ్రత దినోత్సవమైన సెప్టెంబర్ 17 వరకూ కొనసాగుతుంది. స్వచ్ఛ సాగర్ సురక్షిత్ సాగర్ , క్లీన్ కోస్ట్ సేఫ్ సీ పేరుతో ఈ కార్యక్రమానికి విస్తృతమైన ప్రచారం నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి విశాఖపట్నం పోర్టు అథారిటీ పలు ప్రాంతాల్లో స్వచ్ఛ సాగర్ సురక్షిత్ సాగర్ , క్లీన్ కోస్ట్ సేఫ్ సీ ప్రచారాన్ని ప్రతి రోజూ నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా విశాఖపట్నం పోర్టు అథారిటీ అధికారులు సిబ్బంది స్థానిక పౌరులతో కలిసి సాగర తీర ప్రాంతంలో పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఫిషింగ్ హార్బర్,రామకృష్ణ బీచ్,కాళీ మాతా మందిరం నుంచి ఉడా పార్క్ వరకూ ఈకార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పరిశుభ్రతా కార్యక్రమాన్ని ప్రతి రోజూ ఉదయం 6 గంటల నుంచి 8 గంటల మధ్య నిర్వహిస్తున్నారు.సెప్టెంబర్ 17 వరకూ ఈకార్యక్రమాన్ని కొనసాగించేందుకు ఏర్పాట్లు చేశారు.

ఇదే కోవలో పోర్టు చైర్మన్ కే రామమోహనరావుసూచనల మేరకు ప్రతి శక్రవారం విశాఖపట్నం పోర్టులోని వివిధ విభాగాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దేశంలోని అన్ని మేజర్ పోర్టులలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తున్న ఏకైన పోర్టు విశాఖపట్నం పోర్టు.




# ఆంధ్రుల గుండెల్లో టంగుటూరి చిరస్థాయిగా నిలిచి ఉంటారు

- వీ.ఎం.ఆర్.డీ.ఏ చైర్పర్సన్ అక్కరమాని విజయనిర్మల

విశాఖపట్నం (విజయభాను న్యూస్): ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, స్వతంత్ర సమరయోధుడు ఆంధ్ర కేసరి స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు 150 వ జయంతి సందర్భంగా వీ.ఎం.ఆర్.డీ.ఏ కార్యాలయంలో చైర్పర్సన్ అక్కరమాని విజయనిర్మల ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగిన టంగుటూరి ప్రకాశం పంతులు ప్రజల గుండెల్లో ఎప్పటికి చిరస్మరణీయంగా నిలిచిపోతారని అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పని చేసిన ఆయన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు అని అనేక స్వాతంత్ర్య ఉద్యమాలలో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ భవానిశంకర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com